
GIRDHARI, RNI Regn.No.TELTEL/2021/80612, Date of Pub - 25th of every month
Date posting - 1st of every month at BPC-IV, Patrika Channel, HYD - 01
Postal Regn.No.HQ/SD/525/2024-2026; Licensed to Post without prepayment
WPP No.PMG/TS/HQR/SC-04/WPP/2024-2026






Edited, printed, published and owned by Swami Sundara Chaitanyananda, Printed at M/s Karshak Print Solutions Pvt. Ltd., Moula Ali, Hyd - 500 040.

IF UNDELIVERED PLEASE RETURN TO :
SUNDARA CHAITANYA ASHRAM
HYDERABAD - 500 043

గిరిధారి

ఆగస్టు 2025

శాశ్వత చందా రూ.1200/-
10 సం॥లకు



గురుపూర్ణిమ



గురుపూర్ణిమ - జాతీయ సుందర సత్సంగ సదస్సు ప్రారంభోత్సవం



ప్రార్థన





శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోపశాంతయే ॥

శ్వేత వస్త్రధారి, సర్వవ్యాపి, చంద్రకాంతి వర్ణశోభితుడు, నాలుగు భుజములతో ప్రకాశించు వాడు, ప్రశాంత వదనంతో రంజిల్లువాడు అయిన గణపతిని సర్వ విఘ్నములు ఉపశమించుటకు ధ్యానించు చున్నాను.




శ్లో॥ నమస్తేఽస్తు మహామాయే
శ్రీపీఠే సురపూజితే ।
శంఖ చక్ర గదా హస్తే
మహాలక్ష్మి నమోస్తుతే ॥

ఓ మహాలక్ష్మీ! సర్వశక్తిమయీ! భాగ్యరూపిణీ! దేవ పూజితా! శంఖ చక్ర గదా పాణీ! నీకు నా నమస్కారము.

పండుగలు

16-8-2025 - కృష్ణాష్టమి

27-8-2025 - వినాయక చవితి



గీతాధార

ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి : 40 సంచిక : 9

వ్యవస్థాపకులు :
శ్రీ స్వామి సుందర చైతన్యానంద

ఇందులో

సంపాదకులు : శ్రీ స్వామి సుందర చైతన్యానంద


జీవిత సభ్యత్వం - రూ. 1200 /-
(10 సంవత్సరములు)

డి.టి.పి. & కవర్ డిజైన్
సుందర చైతన్యాశ్రమం, హైదరాబాద్

ప్రింటింగు : బైండింగు
కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్

వివరములకు : సుందర చైతన్యాశ్రమం,
దుండిగల్ రోడ్, హైదరాబాద్ - 500 043. ఫోన్:(08418)255777, 9100908777

Visit us at : www.sundarachaitanyam.com (email : admin@sundarachaitanyam.org)



ఆప్తవాక్యం



వ్యాస పూర్ణిమ

నేను ఒక్కణ్ణే.
నా జీవితం కూడా ఒక్కటే.
నాకున్న దేహంలో
నాదనే మనస్సూ ఒక్కటే

జీవితం ఒక్కటే అయినా,
అది నేటికి రెండు దశలను చూచింది.

రెండిటిలో నేనున్నాను.
నాకు తోడుగా ఆమె ఉంది.
రెండు దశలలోనూ ఉంది.

మొదటి దశలో,
ఆమె నన్ను కన్నది.
పాలిచ్చింది, పాలించింది.
పోషిస్తూ నడిపించింది.

ఆ దశలో,
నేను కలిమి లేనివాణ్ణి
బలిమి లేనివాణ్ణి
కొలిచే బుద్ధే గాని
కొలువు సిద్ధి లేనివాణ్ణి.

ఆకలి బాగా ఉండినా
అజీర్ణము కూడా తోడున్నవాణ్ణి.
దిక్కులు తెలియని దారులలో దూరి
చిక్కులు కొనితెచ్చుకొనే వాణ్ణి.

ఆర్తి ఉన్నా, భక్తి ఉన్నా,
శక్తి చాలక, యుక్తి సరిపోక
తారలను తాకుతూ,
మబ్బులలో తారాడుతూ
తూలుతూ, తేలుతూ
తలెత్తే సరికి
అమావాస్య అరుదెంచేది.
చీకటి దట్టంగా చుట్టేసేది.

ఏది ఏమిటో,
ఎవరు ఎందుకో,
ఎంత మొత్తుకున్నా
మెదడు నెంత ఒత్తుకున్నా

తప్పు లేవో
గొప్ప లేవో
ఒప్పు లేవో
మెప్పు లేవో
తెలివి కందలేదు
తెలిసి చావలేదు.

అలాగని,
బోధలను మరువలేదు.
బాధలకు వెరువలేదు.

మతి కందని గతి యని
చతికిల బడలేదు.
మితిమీరిన బెంగతో
బతిమాలుకున్నానే గాని
మతి చెడి మూల పడలేదు.

పొద్దు వాలిపోతున్నా
బుద్ధి పాలిపోలేదు.

సొక్కిన మేనుతో, చిక్కిన మనస్సుతో
మ్రొక్కినానే గాని
ప్రక్కకు తప్పుకోలేదు.

అలాంటి సమయంలో,
దరి దొరకని అయోమయంలో,

నా బ్రతుకును చేపట్టి
విసిగిన మనస్సును జోకొట్టి
అణగారిన మదిలో ఆశను నింపి
నోరార సత్యాన్ని జేకొట్టించిన

పరమపావని, జగజ్జనని
వేదవతి ఆ మేధా సరస్వతి.

మెల్లమెల్లగా కళ్ళను తెరిపించి
కనువిప్పును కలిగించి

నాపై కనికరమును చూపి,
నను కని, కరమును చాపి,

మహిలోనే మహిమలను
మహిమాన్వితముగ పరచి
మోము చాటేసిన దివ్యమోహనుని
మెల్లగ మనస్సుకు ఎరుక పరచి

మేనులు నడిచినా, మొక్కలు మొలిచినా
విరులు విరిసినా వానలు కురిసినా,
అన్నీ విభూతులే నని, దివ్య అనుభూతులే నని

దారిని తెలిపి
దారిలో నడిపి
దరిని చేర్చే గిరిధారిని కలిపి

విచక్షణను పెంచి
శిక్షణలో దించి
బ్రతుకును భవ్యముగా
రక్షించిన శ్రుతిమాత
ఒక్కటే ఆనాడు నాకు తోడు,
నేటికీ ఆమె ఒక్కతె నాకు జోడు.

మొదటి దశలో,
ఆమె నన్ను నడిపింది.

రెండవ దశలో,
ఆమెను పట్టుకొని
మదిలో గుట్టుగా పెట్టుకొని
నేను నడిచాను.
ఊరూరా ఆమెను ఊరేగించాను.

మల్లెల పందిరిలో
పసిడి ఊయలలో
పట్టుపరుపులు పరచి
దివ్యకాంతుల మధ్య
భవ్యంగా అర్చించాను,
ఆరాధించాను.

వేదికల నెక్కించి
గండపేండేరాలు తొడిగించాను.
గజముల పై ఎక్కించి
ప్రజలచే జేజేలు పలికించాను.
పసిడి కంకణాలతో
సువర్ణ కిరీటాలతో
కంఠాభరణాలతో
కనువిందు చేస్తూ
సువర్ణార్చన గావించాను.

ఎంతో చేశాను.
ఎంతెంతో చేశాను.
కాని,
ఇంతే చెయ్యగలిగా నని
చేతులు జోడించి వినమ్రు ణ్ణయ్యాను.

ఎంతో ఎత్తైన తల్లికి
బిడ్డడు ఇంతటి కురుచవాడా!
అనే ఆలోచన రాగానే
మనస్సు మొద్దు బారుతుంది.
గుండె వేగం సన్నగిల్లుతుంది.

అలాంటి సందర్భాల లోనే
అధైర్యాన్ని దూరం చేస్తూ
అభయాన్ని అందిస్తూ
బుద్ధి భరోసా ఇస్తూ ఉంటుంది.

చెయ్యాలనుకున్నంత
చెయ్యలేక పోయినా
చేయగలిగినంత చేశావులే
అని ధైర్యం చెబుతుంది.

ఏదో చేయలేదనే గుబులెందుకు?
ఏదేదో చేయలేదనే దిగులెందుకు?
చెయ్యగలిగింది చేసినందుకు
సంతోషంగా ఉండిపో!
చెయ్యకూడనివి చేయలేదని
తృప్తిగా సంబర పడిపో, అంటూ
బుద్ధి సుద్దులు వినిపిస్తూ ఉంటుంది.


వినే మంచిమనస్సు
సదా నాకు తోడుగా ఉంది.
వినిపించే శుద్ధ బుద్ధి
నీడలా వెంటాడుతూనే ఉంది.

అన్నిటినీ కలుపుకొని
ఉన్నదంతా కలబోసుకొని
పదికాలాలు పదిలంగా
పూజ లందుకొనే గీతామాతను
పవిత్రంగా ప్రతిష్ఠించే
మహిమాన్విత మంగళ కార్యంలో
ఇంత కాలం తలమునకలై ఉన్నా.


గీతావాహిని,
అదొక అమృత స్రోతస్విని.
అనంతానంద స్వరూపిణి!

వేదాద్యఖిలోపనిషత్సార
మైన భగవద్గీతా పీయూషము
దారుణ భవార్ణవ తారకము
భవ భయ క్లేశ నివారకము.

నమ్మి నడిచే వాళ్ళను
నమ్ముకున్న నా వాళ్ళను
గుండెతో పలకరించాలని
వారి గుండెలలో గుళ్ళు కట్టాలని
పందొమ్మిదవ ఏటనే
నా సేవా జీవనానికి
శ్రీకారం చుట్టాను.



అందేవన్నీ అందుకోండి.
ప్రసాదంగా ఆరగించండి.
ఏదైనా అందలే దనిపిస్తే
అదీ ప్రసాదమే అనుకోండి.



వరాలు కోరనివాణ్ణి
అవసరాలు లేనివాణ్ణి
భారము నీదే నంటూ
ఆధారము నీవే నంటూ
సాగిపోయే బాటసారిని
దారిచూపే మార్గగామిని.


ఆషాఢ పూర్ణిమ
ఆనాడే గురుపూర్ణిమ
గురువులను సేవించి
పూర్ణరూపులు కండని
ఎరుక పరచే వ్యాసపూర్ణిమ.

సర్వేషాం పూర్ణం భవతు

ॐ స్వామి సుందర చైతన్యానంద

గురుం నమామి

శ్రీమతి సి.పద్మ



తీరంలో నిలబడితే తాపం. నదిలో దిగితే శీతం. బయట ఉన్నప్పుడు దిగాలి అనిపించేది, దిగితే బయట పడాలి అనిపించేది సంసారం. సంసారం అంటే గృహ బంధనాలు, వ్యాపార వ్యవహారాలే కాదు. బంధాల్ని సృష్టించి, బాధల్ని కల్పించేదంతా సంసారమే.

ఆలుబిడ్డలు అనబడే సంసారం లోకి మనిషి ఆలోచించి మరీ దిగుతాడు. కాని, అజ్ఞానం సృష్టించే వ్యామోహ మనే సంసారం లోకి అనాలోచితంగా దిగిపోతాడు. విమానం నుండి భూమ్మీదికి దిగినట్లు, మనస్సనే యానంతో ప్రపంచం లోకి అడుగిడుతాడు. విమానం వేరు, తాను వేరు అనే నిజం తనకు తెలుసు కనుక ప్రయాణం ముగియగానే విమానాన్ని వదిలేస్తాడు. అలాగే మనస్సు వేరు తాను వేరు. ఈ సత్యాన్ని గ్రహించలేక మనసే తాననుకొని సంసారిగా మారుతాడు.

ఒక ఉన్మాదిని చూచినపుడు పాపం! మతి లేనివాడు అంటారు. ఇది వాస్తవమా? మతి లేకపోతే అతడు మనిషే కాడు. మతి ఉంది. కానీ, మరోలా ఉంది. అంటే, ఉన్నవాడు ఉండవలసిన విధంగా లేడు. కనుక అతని వ్యవహారిక జీవితం అస్తవ్యస్తంగా ఉంది.

మరి భ్రాంతికి లోబడిన సంసారి ఎవరు? చిత్తం చలించిన వాడు కాడా? ఉన్న సత్యాన్ని ఉన్నట్లుగా చూడలేని వాడు. అసంగుడై ఉండి సంగత్వంతో చలించిపోయే వాడు మతి భ్రమించిన వాడు కాక మరెవరు?

సత్యస్వరూపుడైన భగవంతుడి ముందు అందరూ పిచ్చివారే. పామరులైనా, పండితులైనా. ఎందుకని? ఇద్దరూ సత్యదూరులే కనుక.

జ్ఞాన రూపుడైన గురుదేవుడి ముందు అందరూ సంసారులే. సాధకులైనా, సన్యాసులైనా. ఎందుకని? నేను, నాది అనేది పోలేదు కనుక. కల్పిత భావాలు మనసు నుండి దూరం కాలేదు కనుక.

వీటి నుండి బయట పడేందుకు రెండే రెండు సోపానాలు. ఒకటి, ప్రాపంచికమైన పిచ్చిని పరమాత్మ మీద పిచ్చిగా మార్చుకోవడం. ఇది భక్తి. రెండు, సంసార వ్యామోహాన్ని గురుదేవుని యందు చెదరని విశ్వాసంగా మలచుకోవడం. ఇది శరణాగతి.

భక్తిలో సందేహాలకు వీలు లేదు. శరణాగతిలో అరమరికలకు తావు లేదు. శరణాగతి, భక్తి పవిత్ర ప్రేమకు వ్యక్తరూపాలు. స్వచ్ఛమైన ఆ పరమప్రేమకు పూర్ణఫలమే జ్ఞానం.

మనస్సులో లౌక్యాన్ని నింపుకొని వ్యవహారంలో నేర్పుతో జీవిస్తున్నాము అనుకునే సత్యదూరులు సత్యస్వరూపుడైన భగవంతుడిని ఎలా పొందగలరు?

ఒక్క చిల్లి ఉన్నా కుండలో నీళ్ళు నిలవవు. కడవెడు పాలలో ఒక్క విష బిందువు కలిసినా అవి పాన యోగ్యం కావు. శుభ్రమైన బట్టకే రంగు పట్టినట్లు, స్వచ్ఛమైన మనస్సుకే సత్యం వంట బడుతుంది.

లౌక్యం అర్థకామాలకు సంబంధించింది. అది రాగద్వేషాల నీడలో సాగే బ్రతుకు తీరు. లౌక్యం లోకంలో ఉత్తీర్ణతను అందించవచ్చు. కాని, లోకేశ్వరుని అనుగ్రహ ఛత్రాన్ని మనపై ఉంచలేదు. లౌక్యం వల్ల కైవల్యం సిద్ధించదు. లౌక్యం ప్రవృత్తి. కైవల్యం కేవలం నివృత్తి. పరుగుపందెంలో ఎంత ముందు ఉన్నా, గీత దాటితేనే గెలిచినట్లు. వేదాంతాన్ని ఎంతగా వల్లించినా విడువవలసిన వాటిని విడువనిదే పట్టుకోవలసిన సత్యాన్ని మనసు పట్టుకోలేదు. ఏనాడైనా అనర్థదాయక మైన అహంకారమే సత్యదర్శనానికి అవరోధం.

చెట్లు గాలికి అనుగుణంగా ఊగుతాయి. అందుకే కొమ్మల కదలికలు నెమళ్ళు ఆడినట్లు అందంగా ఉంటాయి.

నీళ్ళు పల్లానికే ప్రవహిస్తాయి. అందుకే నదీ ప్రవాహం వడితో, పరవడితో పరుగులు తీస్తూ ఉంటుంది.

పలికిన మాటలనే కొండలు మారు పలుకుతాయి. అందుకే ప్రతిధ్వనిలో సామరస్యం, పారవశ్యం ఉన్నాయి. అనుకూలంలో అందముంది. ప్రతికూలంలో ఉండేదంతా వికారమే.

అనుకూలస్య సంకల్పః ప్రతికూలస్య వర్జనమ్

ఉత్కృష్టమైన ఈ భావన భక్తికి ప్రాణం వంటిది. శరణాగతికి ఊపిరి వంటిది.

భావనాభక్తి లోనే సంసారభావన కరిగి పోవాలి.

మానవజన్మను, సద్బుద్ధిని, సదవకాశాన్ని పూర్వపుణ్య ఫల విశేషంగా పొందిన ముముక్షువులు, జీవితంలో గురువు యొక్క అవసరాన్ని గుర్తించాలి. గురుదేవుడు బోధించే జ్ఞానం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి. అంతేకాదు, ప్రతిబంధకాలను తొలగించుకొని జ్ఞానార్హతను సంపాదించుకోవాలి. సంసార సాగరంలో నిమగ్న మవుతున్న అతిదీనులకు వారి దైన్యమే అర్హతను కలిగిస్తుంది, గురుకృపే నావయై కడతేరుస్తుంది.

శిష్యు లందరూ తరించాలి అన్నది ఆచార్యుని ఆశ. తాను తప్పక తరించాలి అన్నదే శిష్యుడి ఏకైక వాంఛ. ఇరువురి ఆశ ఒక్కటే. ఇరువురి గమ్యం ఒక్కటే. అద్వయ స్వరూపుడు, ఆనంద సాగరుడు అయిన ఆచార్యునిలో శిష్యులందరూ అలలై ఓలలాడెదరు గాక!

జై జై గురుదేవ!

గణేశ వైభవం

స్వామి సుందర చైతన్యానంద

సర్వుల నుండి ప్రథమ వందనం అందుకొనే గణేశుడు విశ్వానికి తొలివేలుపు. మేలుకొలిపి, మేలు చేసే ఇలవేలుపు. ఇలలో సర్వులకు ఏకైక వేలుపు. ఏకదంతంతో శోభించే అంతకాంత కాత్మజుడు.



పిలిచిన 'ఓ' అని పలికే ఓ బొజ్జ గణపయ్య అక్షరాలలో 'ఓ' ప్రథమ మైనట్లు, అక్షయనిధిని ప్రసాదించుటలో 'వ' అనే రెండవ పలుకు తెలియనివాడై ప్రథము డైనాడు. బుద్ధిగలవారికి సిద్ధిని, ప్రసిద్ధిని ప్రసాదించు సిద్ధివినాయకు డయ్యాడు.

అవిఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా!

"దేవా! సర్వకార్యాలలో సదా మాకు విఘ్నములు లేకుండా చెయ్యి" అని వినాయకు డికి కొబ్బరికాయను కొడతాము.

ఆదిదేవుడైన వినాయకుడు తుష్టి గల దేవుడు. పుష్టి గల దేవుడు. ఆకారపుష్టి, ఆహారపుష్టి రెండూ గల దేవదేవుడు. ఆశ్రయించిన వారిని కూడా ఈ రెండు విషయాలలో ఆశీర్వదించే దేవుడు. అందుకే,

అనేకదం తం భక్తానామ్ ఏకదంతం ఉపాస్మహే!

"భక్తులను అనేక విధాలుగా అనుగ్రహించే ఏకదంతుని ఉపాసిస్తాను" అంటారు భక్తులు.

పంతుళ్ళు భయపెట్టి గుంజీళ్ళు తీయిస్తారు. పిల్లలకు భయపడి పెద్దలు గుంజీళ్ళు తీస్తారు. చిన్నపిల్లలు ఎక్కడ కూర్చోమంటే పెద్దలు అక్కడ కూర్చుంటారు. ఎలా అభినయించమంటే అలా అభినయిస్తారు. ఇలాంటి సన్నివేశాలు చూచినప్పుడు నాకు అనిపిస్తూ ఉంటుంది కదా, రాగద్వేషాలు తెలియని, కోరికలు లేని బిడ్డలు విశ్వాన్ని ఎంత చక్కగా శాసిస్తున్నారా అని!

లేకపోతే ఈ పిల్లల పిళ్ళారిదేవుని ముందు చూశారా! ఎంతవారైనా గుంజీళ్ళు తీయకపోరు. అది కూడా కుడిచెవిని ఎడమచేత్తో, ఎడమ చెవిని కుడిచేత్తో పట్టుకొని. అంతటితో ఆగితేనా? రెండేసి మొట్టికాయలు కాయించుకోవడం. ఇదంతా పిలిస్తే పలికే ఈ పిళ్ళారిదేవుని ఆలయంలోనే.

ఈ గుంజిళ్ళ పర్వం ముందుగా పిళ్ళారి మేనమామ పెరుమాళ్ళుతో ఆరంభ మైందట. ఎంతసేపని పట్టుకుంటాడు ఎంత వైకుంఠు డయినా? తన సుదర్శన చక్రాన్ని కొంతసేపు అలా ప్రక్కన పెట్టాడట. అంతే. మన పిళ్ళారి చూశాడు. క్షణంలో సుదర్శనాన్ని కుడుమును మ్రింగినట్లు మ్రింగి బొజ్జను కదపకుండా, పెదవిని మెదపకుండా కూర్చున్నాడట.

విష్ణుమూర్తి వైకుంఠ మంతా వెతికాడు. "ఎటు పోతుంది?" అని రమాదేవి రచ్చ కెక్కింది. అంతా గాలించా నని గరుత్మంతుడు. నాకు కనిపించలే దని నాగరాజు. కొండదేవుని కోవెలలో ఎక్కడ చూచినా కోలాహలమే.

విషయం అర్థమైంది విష్ణుదేవునికి, పసిగట్టిన పద్మనాభుడు కమలవాసినిని కేకేసి "కనిపెట్టేశాను" అన్నాడట.

"ఓరి పిడుగా! పిళ్ళారీ! మేనల్లు డైనందుకు నా చక్రాన్ని కూడా మేసేశావా? మా తండ్రి గదూ! ఊసేయ్!" అన్నాడట ఆదినారాయణుడు. తొండముతో బొజ్జను తడుము కొంటున్నట్లు "ఊ-హు" అంటూ తలను అటూ ఇటూ త్రిప్పాడట గణపతి.

ఏం చేయాలో ఏకాంత రామయ్యకు అర్థం కాలేదు. అందులోను అసురారి. ఒకప్పుడు చక్రం తిప్పినవాడు. ఇప్పుడు ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళలేడు. పదే పదే అడిగాడట పిళ్ళారిని. ససేమిరా ఇవ్వనంటాడు బుజ్జి బుజ్జిగా బొజ్జదేవుడు. ఇక లాభం లేదనుకున్నాడు ఇందిరారమణుడు. కుడిచేత్తో ఎడమ చెవిని పట్టుకొని, ఎడమ చేత్తో కుడిచెవిని పట్టుకొని టపటప మని ఒకే పట్టున విడువకుండా వెయ్యి గుంజిళ్ళు తీసాడట.

అది చూచి నవ్వును ఆపుకోలేక క్రిందపడి చక్రంలా దొర్లినాడట గజవదనుడు. అలా నవ్వుతూ దొర్లేటప్పటికి సుదర్శనచక్రం నోటినుండి క్రిందపడిందట.

"అమ్మయ్య" అంటూ పుట్టుకలేని పురాణపురుషుడు ఒకేసారి అమ్మను, అయ్యను తలచుకొని చక్రాన్ని చేజిక్కించుకున్నాడట.

"మా బుజ్జితండ్రీ! అంటూ బొజ్జగణపయ్యను ముద్దెట్టుకున్నాడట ముకుందుడు. పాపలంటే పరమాత్మకు కూడా ప్రేమే. పాపలు నిజానికి భగవానుని కనుపాపలు. ప్రపంచం అనే అరవిందంలో పసికందులు మరందాలు. మధుర మకరందాలు.

గణపతికి సిద్ధి, బుద్ధి అను భార్యలు, లాభుడు, క్షేముడు అనే కుమారులు గల రని పురాణప్రసిద్ధి. బుద్ధి సిద్ధులే గాక, యోగ క్షేమాలు కూడా గణపతి అధీనంలో యున్నందున ఆయన సర్వలోక వంద్యు డైనాడు. సురపూజితు డైనాడు.

కార్యానికి అనుకూలించేది బుద్ధి. ఫలితమై భాసించేది సిద్ధి. లేదనుకున్న దానిని పొందడం లాభము. లభించినది జారిపోకుండా చూసుకోవడం క్షేమం. తనను నమ్మిన భక్తుల విషయంలో ఇవన్నీ పార్వతీతనయుడే చూసుకుంటాడు. కనుక వినాయకుని ఎవ్వరూ విడిచిపెట్టరు.

గణేశుడు సాక్షాత్తు పరబ్రహ్మమే. పరమాత్మయే.

సర్వం జగదిదం త్వత్తో జాయతే సర్వం జగదిదం తత్త స్తిష్ఠతి సర్వం జగదిదం త్వయి లయమేష్యతి

"ఈ సమస్త జగత్తు నీ యందే ఆవిర్భవించినది. సమస్తమైన ఈ విశ్వము నీ యందే నిలిచియున్నది. సమస్తమైన ఈ ప్రపంచము నీయందే లయించుచున్నది" అని అథర్వణీయ గణపత్యుపనిషత్తు ప్రవచించి, గణేశుని అగణిత పారమార్థిక వైభవాన్ని కీర్తించింది.

ఆదిదేవుడైన గణపతి లేని ఆలయ ముండదు. వినాయక పూజ ఆరంభం కాకుండా ఏ ఆరాధనా జరుగదు. మాతంగవదనుని స్మరించనిదే ఏ మంగళ కార్యానికి శ్రీకారముండదు. గణేశునికున్న ఆలయాలు ప్రపంచంలో మరొక దేవునికి లేవు. కనుక విఘ్నేశ్వరుడు జనప్రియుడు. వయోభేదం లేకుండా సర్వులూ వినాయకుని పూజిస్తారు.

"కమ్మని నెయ్యి, కడుముద్దపప్పును కలగాపులగం చేసి కడుపునిండా తిని త్రేపమని" గొడవచేస్తూ పిల్లలు గణపతి చుట్టూ చేరుతారు. బొజ్జనిండా బుద్ధులున్న ముద్దుల దేవుడు గణపతి. పప్పు ముద్దల దేవుడు గణపతి; మన గతి.

విచిత్రమైన ఆ దివ్యాత్ముని రూపంలో ఎన్నో విశిష్ట విషయాలు దాగి ఉన్నాయి. శాస్త్రాన్ని శ్రద్ధగా శ్రవణం చేయాలంటూ పెద్ద పెద్ద చెవులు, శ్రవణం చేసిన దానిలోని సూక్ష్మతత్త్వాన్ని మననంలో గ్రహించాలని తెలుపుతూ సున్నిత వస్తువును కూడా గుర్తించి ఎత్తుకొనే తొండము, సత్యము ఒకటేగాని రెండు గాదని ఏకదంతము, చిన్నదిగనే కనిపించినా సమస్తాన్ని పాడు చేసే కామాన్ని అదుపులో ఉంచుకోవాలని సూచిస్తూ మూషిక వాహనము, శ్రవణము చేసిన విషయాన్ని విశేషంగా లోన దాచుకోవాలని పెద్దదైన బొజ్జ'..... ఇంకా,

మాట వినేవానికి సర్వశుభములు అంటూ ఒక చేతిలో కుడుము, రెండవ చేతిలో అభయము, మాట వినని మూర్ఖులకు మరణము, యమపాశమే నంటూ పై రెండు చేతులలో త్రాడు, గొడ్డలి.....,

ఇలా వినాయకమూర్తి విశేషమూర్తి. అరూప చైతన్యాన్ని అవగతం చేసుకొనేందుకు మన ముందు దివ్యంగా ప్రకాశించిన దేవరూపం గజవదనుడు. గణేశ నవ రాత్రులు సమాప్తం కాగానే గణేశుని గంగలో నిమజ్జనం చేస్తారు. నదులన్నీ సాగరంలో విలీన మగునట్లు రూపాలన్నీ అరూప చైతన్యంలో అంతర్హిత మౌతాయని తెలిపేందుకే.

ఏకదంతుని సేవలలో ఎలుకల మయ్యేదము గాక! మృత్యుమార్జాలము నుండి తప్పించుకొని తన్మయుల మయ్యేదము గాక!

యజ్ఞ పోషకులు



చైతన్య యువత, హైదరాబాద్
రూ.3,27,400/-
మూడు లక్షల ఇరవై ఏడు వేల
నాలుగు వందల రూపాయలు


శ్రీమతి ఎ.యశోదా శర్మ
హైదరాబాద్
రూ.1,00,000/-


శ్రీమతి డి.సురేఖ
అమెరికా
రూ.1,00,000/-


శ్రీమతి బి.కామాక్షి
అమెరికా
రూ.1,00,000/-


సద్గురు సదనం
హైదరాబాద్
రూ.1,00,000/-


శ్రీ వి.వి.రమణారెడ్డి
హైదరాబాద్
రూ.1,00,000/-



స్వాధ్యాయ మాతృమండలి
హైదరాబాద్
రూ.77,000/-


సరఫ్ ఫ్యామిలి
పగిడియాల్, మహబూబ్‌నగర్
రూ.75,000/-



శ్రీమతి కె.విజయలక్ష్మి,
శ్రీ ఎమ్.కె.సత్యనారాయణ
చి॥ కె.సరిత, నిర్మల్, రూ.51,112/-


శ్రీమతి జి.శారద, శ్రీ జి.నరేందర్
హైదరాబాద్
రూ.50,000/-


శ్రీమతి వి.విమల
శ్రీ వి.నాగేశ్వర రావు, కర్నూలు
రూ.50,000/-


శ్రీ డి.శ్రీనివాసులు రెడ్డి
హైదరాబాద్, రూ.50,000/-


శ్రీమతి డా॥ ఎస్.కస్తూరి
లండన్, రూ.50,000/-


శ్రీ ఎమ్.అమరేశ్వర రావు
హైదరాబాద్, రూ.50,000/-


శ్రీ ఎమ్.సి.వి.రామకృష్ణ
వైజాగ్, రూ.50,000/-

మాయా నిద్ర

స్వామి సుందర చైతన్యానంద

సుప్తం అంటే నిద్రించడము అని అర్థము. శ్రీకృష్ణుని నిద్ర కూడా సుందరమే. ఎందుకో తెలుసా! నిద్రే తెలియని వాడు నిద్రించడం మధురం గాక ఏమౌతుంది?



శ్రీకృష్ణుడు అభినయించే లీలా విలాస క్రీడలలో నిద్ర కూడా ఒకటి. ఒకనాడు ఆడి, పాడి అలసిన కిష్టప్ప పొన్నచెట్టు క్రింద ఆదమరచి నిద్రించాడు. నిరంజనునికి నిద్రేమిటో? పొన్నచెట్టు పుణ్య మేమిటో? అన్నీ చిత్రాలే. విచిత్రాలే.

పొన్న చెట్టు పున్నెము ఏమి చెబుదు
రాల్చి పువ్వులు నిన్ను పూజ చేసె
తరువు పోసిన పువ్వులు నీ తనువు చేరె
నీ అడుగుల కడ పడి ఉందు చిన్నికృష్ణా!


అని నిద్రిస్తున్న కిష్టప్ప పాదాల కడ చేరి నిద్రించాలని కలలు కన్నది చైతన్య హృదయం.

కిష్టప్ప పొన్నచెట్టు క్రింద పడుకొని నిద్రిస్తున్నాడు. అది నిజంగా నిద్రే అనుకున్నారు గోపాంగనలు. నిద్రించే వాడు ఏమి వింటాడులే అనుకొని చిట్టా విప్పారు. ఎవరి చిట్టా వారిదే. చూశావటనే ఈ విడ్డూరము! అటు మాట్లాడుతూ ఉంటాడు, చూపును ఇటు నాపై విసురుతాడు అన్నది ఒకతె. సరేలే, చెప్పొద్దువు గాని! నన్ను చూడలేదులే అనుకుంటూ నిన్న నా దారిన నేను పోతూ ఉంటే చటుక్కున నా వైపు తిరిగి చిరునవ్వును చిందించాడు అన్నది మరొకతె. అది సరే గానీ, రాత్రి ఏమి జరిగిందో తెలుసా! కన్నయ్య మధుర మనోహర అందెల రవళి మా పడమ టింట్లో వినిపించింది. అంతే. నేను నిద్రపోయినట్లు కళ్ళు మూసుకొని కదలకుండా పడుకున్నా. నేను నిజం గానే నిద్రపోయాను అనుకొని, కన్నయ్య తన చేతి వెన్నముద్దను మా అత్త నోటికి పూసి పరుగు పెట్టాడే! అబ్బ, ఆ పరుగు ఎంత అందంగా ఉందో! అన్నది ఇంకొకతె.

పొన్నచెట్టు క్రింద మధురమైన మాయానిద్రలో ఉన్న మాధవయ్య ఇదంతా వింటూ లోలోన నవ్వు కుంటున్నాడు. పరమేశ్వరుని దివ్యానుభూతులను పరమహంసలు పాడుకొంటూ ఉంటే, వారి హృదయాలలో నిద్రించినట్లు శయనించి ఉన్న శేషసాయి ఆనంద పడుతూ ఆస్వాదిస్తూ ఉంటాడు. అట్టి శ్రీకృష్ణ దేవుని మధురమైన కపట నిద్రను భక్తులు ఉపాసిస్తారు. లేని బడలికను కనబరుస్తూ, నిద్రించినట్లు నటించే కన్నయ్యను చైతన్యగీతిక జోకొట్టి నిద్రపుచ్చుతోంది.

(18వ పేజీ చూడుము)

మహారాజ పోషకులు
(రూ.10,000/-)



డా॥ శ్రీ వి.చంద్రశేఖరం
వైజాగ్, రూ.30,000/-



శ్రీమతి కె.సౌమ్య, శ్రీ కె.ఆనంద్
హైదరాబాద్, రూ.25,000/-




శ్రీమతి జి.వినోదిని
సికింద్రాబాద్, రూ.25,000/-



శ్రీమతి కె.విద్యావతి
శ్రీ కె.ఆర్.ప్రసాద్
హైదరాబాద్




శ్రీ జి.శ్రీధర బాబు
హైదరాబాద్, రూ.25,000/-




శ్రీ ఎ.రంగయ్య
హైదరాబాద్, రూ.25,000/-



డా॥ శ్రీ సి.హెచ్.మోహన్ రావు
సికింద్రాబాద్, రూ.25,000/-




శ్రీ జి.భిక్షపతి
హైదరాబాద్, రూ.25,000/-




శ్రీ వై.రమణా రెడ్డి
హైదరాబాద్, రూ.25,000/-



శ్రీమతి డి.దేవి
శ్రీ డి.కిషన్ రావు
హైదరాబాద్



శ్రీ ఆర్.సాంబశివ నాయుడు
చిత్తూరు



శ్రీ పి.శ్రీనివాసరావు
హైదరాబాద్



శ్రీమతి ఎమ్.మంగమ్మ
శ్రీ ఎమ్.హనుమంత రెడ్డి
హైదరాబాద్



శ్రీ వి.రాములు
నిజామాబాద్



శ్రీమతి వి.నారాయణమ్మ
శ్రీ వి.జనార్దన రెడ్డి
హైదరాబాద్



శ్రీమతి డా॥ ఎ.పావనీ కృష్ణ
హైదరాబాద్

సద్గురు వైభవం

శ్రీమతి వి.జ్యోతి, ఎమ్.ఎ.,
చింతల్, హైదరాబాద్

సకల వేదవిద్యా వాచస్పతులు
సద్బోధనా సామ్రాజ్య ప్రజాపతులు
ఆర్షవిజ్ఞాన పరిరక్షక పరిపూర్ణ
పండిత ప్రవచన వచోధీమతులు
సుజనుల పాలిటి కల్పతరువులు
జ్ఞాన దాహార్తుల పాలిట కామధేనువులు
అద్వైత జ్ఞానావతారమూర్తులు
శ్రీ సుందర చైతన్యానంద గురుదేవులు.

సమస్యల సేనలతో నిండిన
సమాజ కురుక్షేత్రంలో
ఊపిరాడక సతమత మవుతున్న
సామాన్య సగటు మనిషికి
భగవద్గీతోపదేశాన్ని
అసమానంగా, అసామాన్యంగా
అనితరసాధ్యంగా ప్రబోధిస్తూ
ధర్మ పరిపోషణ గావిస్తున్న
ఆధునిక అపర గీతాచార్యులు
శ్రీ సుందర చైతన్యానంద గురుదేవులు.

మతాల పట్టింపు లేకుండా
భిన్న అభిమతాలను పట్టించుకోకుండా
వయస్సుతో సంబంధం లేకుండా
మనస్సుల లోని విభేదం చూడకుండా
రకరకాల మతులు కలిగిన శ్రీమంతులకు,

శ్రీని పొందలేని కుచేలవంతులకు
అనునిత్యం అనుపమానంగా
అసమాన ప్రమాణాలతో ప్రబోధిస్తూ
అశేష జనవాహినిని ప్రభావితం చేస్తూ
బహు సుందరమైన జ్ఞానయజ్ఞాలతో
సమాజంలో ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని
అవిరళంగా వితరణ చేస్తున్న జ్ఞానస్వరూపులు
శ్రీ సుందర చైతన్యానంద గురుదేవులు.

సందర్భోచిత కథలతో
సమయోచిత సూక్తి సుధలతో
సరళ భావ హితోక్తులతో
సరస రాగ హాస్యోక్తులతో
అతులిత చతురోక్తులతో
మందార మకరంద మధురోక్తులతో
పసందైన పద బంధాలతో
వీనుల విందైన సుస్వర గీతాలతో
ఉల్లాసంగా
ఉత్సాహంగా
ఉదారంగా
ఉదాత్తంగా
ఉచిత రీతిన విశేష జ్ఞానాన్ని
వితరణ చేస్తున్న ఉత్తమ దేవదేవులు
శ్రీ సుందర చైతన్యానంద గురుదేవులు.

గురుదేవా!
మీ ప్రవచనామృత మాధుర్యమును
ధ్యాన, జ్ఞాన, రచన, వచన, సుధాగాన
పంచామృతమును ఆఘ్రాణించి,
ఆస్వాదించి, జ్ఞానార్థులు
విజ్ఞాన శరణార్థులు
విన్నవారు విన్నట్లే శిలాప్రతిమలై
పరిసరాలను, పరిస్థితులను మరచి
తమను తామే మరచి, మైమరచి

ప్రశాంత మనస్కులై
పుణ్యంతో పులకించి
ప్రేమతో పరవశించి
భక్తిలో తన్మయులై చరించి
జ్ఞానంలో తద్రూపులై తరించి
కృతకృత్యు లౌతున్నారు.

పూజ్య ఆచార్యదేవా!
మూసలో పడి మురికి పట్టిన
మూఢాచార విన్యాసాలను
అనుభవాలను ఏకరువు పెడుతూ
అనర్థాలను సృష్టించే అసత్య ప్రచారాలను
ఏకబిగిన, ఏకధాటిన
ఏకాఏకిన భస్మీపటలం చేసే
విజ్ఞాన పాశుపతాస్త్రాలు
మీ జ్ఞాన తేజోమయ వాగస్త్రాలు
అవిద్యను ఆసాంతం, అమాంతం
ఆపాదమస్తకం అంతరింపచేసే
వేద విజ్ఞాన శస్త్రాలు
పరమ పురుషార్థ సిద్ధిని ప్రసాదించే
ఆత్మ జ్ఞానోపదేశ బ్రహ్మాస్త్రాలు.

(15వ పేజీ తరువాయి)

పల్లవి : ***జో జో ..... నందనందనా!***
జో జో ..... సుందర వదనా! ..... జో .... జో .....

అనుపల్లవి : ***చిలిపి చేతల చందురుడా***
ముసిముసి నవ్వుల వాడా! ..... జో .... జో .....

చరణము : (1) ***అలసితి వేమో ఇల పాలించి***
సొలసితి వేమో భక్తుల గాచి
ఆశ్రితుల బరువులు మోసి
అవనికి భారము దించి
బడలిక చెందితి వేమో! ..... జో .... జో .....


(2) ***చూడలేను నీ అలత***
అదియే నిరతము నా కలత
చీకటి పడిన కాలమైనా
కనుల నిదుర కరువేనా?
ఇంతే నా బ్రతుకంతా! ..... జో .... జో .....

జగద్గురు జీవితము

ధారావాహిని-4

స్వామి సుందర చైతన్యానంద

గురుదేవుల ఆదేశం



శ్రీ శంకరులు గోవింద పాదాచార్యుల నుండి శాస్త్రవిధిని అనుసరించి సన్యాసం స్వీకరించారు. కొంత కాలం గురుదేవుల వద్ద వసించి, గురుసేవలో తృప్తి చెందారు.

ఆ సమయంలో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. అది వర్షాకాలం. నర్మదా నది పొంగుతున్నది. ఒక దశలో నర్మద భయంకర రూపం దాల్చింది. చెట్లను కూల్చింది. కొండలను తొలచింది. సుడులు తిరుగుతూ ఉగ్రరూపం చూపిస్తూ ఉరక సాగింది.

గోవింద పాదాచార్యులున్న గుహను చేరుతున్నది నదీ ప్రవాహం. శిష్యులు ఈ విపత్తును గుర్తించారు. పరుగు పెడుతూ గురుదేవులను సమీపించారు.

గోవింద పాదాచార్యులు ధ్యానమగ్నులై ఉన్నారు. వారి మనస్సు అంతర్ముఖమై ఉంది. సమాధిలో తన్మయులై ఉన్నారు గోవిందుల వారు. సమాధికి విఘ్నం కల్పించ డానికి శిష్యులకు ధైర్యం చాల లేదు. అలాగని సమీపించే ఆపదను విస్మరించే స్థితి లోను వారు లేరు. అంతా అయోమయంగా తయారైంది.

ఈ దుర్భర పరిస్థితిని శ్రీ శంకరులు వీక్షించారు. తన కమండలువును చేబూని గురుదేవులున్న గుహ ద్వారం ముందు నిలబడ్డారు. కమండలువును నేలపై ఉంచారు. మందహాసం చిందిస్తూ 'గురుపుత్రులారా! భయ పడకండి. గురు సన్నిధిలో ప్రమోదమే గాని ప్రమాద ముండదు. నర్మదను చూచి ఆదుర్దా పడకండి. వరదకు పరదా పడింది' అని పలికారు శ్రీ శంకరులు.

నదీ ప్రవాహం గుహ ద్వారం చేరింది. నీరంతా కమండలువులో ప్రవేశించ సాగింది. ఎంత నీరు వచ్చినా కమండలువు హరిస్తూనే ఉంది. భరిస్తూనే ఉంది. నర్మద శ్రీ శంకరుల పవిత్ర పాదపద్మాలను స్పృశించింది. తృప్తితో వెనుదిరిగి వెళ్ళింది.

వింత చూసిన గురుపుత్రులు విస్మితు లయ్యారు. గురుదేవులు సమాధి నుండి బహిర్ముఖులు కాగానే వారిని సమీపించి జరిగిన విషయం వివరించారు.

గోవింద పాదాచార్యులు శంకరులను దగ్గరకు పిలిచి, 'నాయనా! భయంకర మైన వరద నీటిని కమండలువులో బంధించావు. ముదావహం. అలాగే అగాధమైన వేద

వాఙ్మయాన్ని సారభూతంగా నీ భాష్యాలలో నింపు. ఈ కార్యం అసమాన ప్రజ్ఞా నిధివి అయిన నీకే సాధ్యం. ఈ మహోత్కృష్ట కార్యం ద్వారా నీవు సర్వ కాలాలకు ఆరాధ్య మూర్తివి కాగలవు. సర్వులకు ఆచార్యుడవై ప్రకాశింప గలవు' అని ఆశీర్వదించారు. శ్రీ శంకరులు గురుదేవులకు సాష్టాంగ దండప్రణామం ఆచరించారు.

శంకరుల ప్రజ్ఞ ప్రతిక్షణ వర్ధమానం అవుతున్నది. శిష్యుని ప్రజ్ఞాపాటవాలను పరీక్షించాలని గోవిందపాదాచార్యులు భావించారు. ఒకనాడు శంకరుల వారిని పిలిపించారు. విష్ణుసహస్రనామానికి భాష్యం రచింపమని చెప్పారు. శంకరులు విష్ణుసహస్రనామ భాష్యం అద్భుతంగా రచించారు. ఆచార్యుల భాష్యాన్ని తిలకించి తృప్తి చెందిన గురుదేవులు శంకరుల అభీష్టం తెలుపమని కోరారు. 'గురుదేవా! నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త స్వరూపమైన ఆత్మలో సదా రమించే నిర్వికల్పానందాన్ని ప్రసాదించండి' అని శ్రీ శంకరులు ప్రార్థించారు.

'నాయనా! దానిని నీవు కోరుకోవలసిన అవసరం లేదు. నీవు వచ్చిన కార్యం సాధించ వలసి ఉన్నది. నీవు నిత్యముక్తుడవు. నిరంజనుడవు. నీవు బ్రహ్మసూత్రాలకు భాష్యం రచించు. వత్సా! నీవు నర్మదాతీరం వదలి గంగా తీరం చేరుకో. పవిత్ర కాశీ క్షేత్రంలో విశ్వనాథుని సేవించు. విశ్వనాథుని ఆదేశాల కొరకు నిరీక్షించు. ఆయన ఆదేశానుసారం విశ్వానికి సందేశం అందించు' అని పలికి శ్రీ శంకరులను ఆశీర్వదించారు.

గురుదేవుని ఆజ్ఞానుసారం శ్రీ శంకరులు కాశీనగరం చేరారు. విశ్వనాథుని దర్శించారు. ప్రసిద్ధమైన మణికర్ణికా ఘట్టం వద్ద ముక్తి మంటపంలో నివసించే ముముక్షువులకు జ్ఞానబోధ చేస్తున్నారు.

కాశీ పట్టణం విద్వాంసులకు నిలయం. విచిత్ర సంప్రదాయాలకు ఆలవాలం. వివిధ సంప్రదాయాలకు సంబంధించిన వారు, అనేక కులాల వారు, మతాల వారు, కాశీలో నివసిస్తూ ఉంటారు. ఆచార్యులు ఆలోచించారు. తమ విజ్ఞానాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి విశ్వనాథుడు కొలువై ఉన్న కాశీ నగరమే సరైన దని భావించారు. జ్ఞానబోధ ప్రారంభించారు.

శంకరుల విద్వత్తును చూసి మహాపండితులు సైతం విస్మయం చెందుతున్నారు. వివేక వైరాగ్యాలు కలిగిన ముముక్షువు లనేక మంది శంకరులకు శిష్యు లయ్యారు. శంకరుల అసమాన ప్రజ్ఞా వైభవాలకు ముగ్ధులైన విద్వాంసులు ఆయనకు **'ఆచార్య'** బిరుదం ఇచ్చి సత్కరించారు. ఆనాటి నుండి శ్రీ శంకరులు శంకరాచార్యు లయ్యారు. ఆనాటికి శ్రీశంకరులు పన్నెండు సంవత్సరాల బాలచంద్రులు.

ఆచార్యుల ఆత్మజ్ఞానం విశ్వవ్యాప్తం కావాలని విశ్వనాథుని సంకల్పం. ఇది ఎలా సాధ్యం? ఈ కార్యానికి మహేశ్వరుడే పూనుకొన్నాడు. ఆచార్యులను పరీక్షించే నెపంతో అరుదెంచి, ఆచార్యుల ఆత్మజ్ఞానం వ్యక్తం చేసి, వారిని జగద్గురువులుగా నిలిపాడు.

(సశేషం)





చైతన్య భగవద్గీత (ఇంగ్లీషు) 3వ సంపుటం విడుదల































ఆచార్యులకు పాదార్చన


















సన్మాన కార్యక్రమం - మోక్షధామం సభ్యులు



















మంగళ దీపాలు

ధారావాహిని-17

స్వామి సుందర చైతన్యానంద

కాలము మనోకల్పితము

శ్లో॥ మాతః కిం యదునాథ చషకం కిం తేన పాతుం పయః
తన్నాస్త్యద్య కదాస్తి వా నిశి నిశా కావాన్ధ కారోదయః ।
ఆమీల్యాక్షి యుగం నిశాప్యుపగతా దేహీతి మాతుర్మ్రహుః
వక్షో జాంశు కర్షణోద్యత కరః కృష్ణస్య పుష్ణాతు నః ॥

భావము :

కృష్ణుడు - అమ్మా!
యశోద - ఏమి యదునాథా!
కృష్ణుడు - నా పాలగిన్నె ఇవ్వు.
యశోద - దానితో నీకు ఇప్పుడేమి పని?
కృష్ణుడు - పాలు త్రాగ వలె.
యశోద - పాలు ఇప్పుడు లేవు కదా!
కృష్ణుడు - మరి ఎప్పుడుండును?
యశోద - రాత్రి సమయాన ఉండును.
కృష్ణుడు - రాత్రి ఎట్లుండును?
యశోద - చీకట్లు వచ్చినపుడు రాత్రి తెలియును.

కృష్ణుడు- (కన్నులు రెండు గట్టిగా మూసికొని) 'అమ్మా! రాత్రి వచ్చింది. నా పాల గిన్నె ఇవ్వు',

అంటూ తల్లి పైటకొంగును లాగుచున్న శ్రీకృష్ణుని అభయ హస్తము మమ్ము సదా కాపాడు గాక!

వ్యాఖ్య

కాలం మనోజనితం. ఊహా నిర్మితం. రాత్రింబవళ్ళు అనేవి కాలానికి కొలమానం కాలేవు. పగలు వెలుతురుండినా అలా ఉన్న బాహ్య వెలుతురును తెలుసుకొనే లోవెలుగుకు పగలు అర్థం కాదు. ఎందుకని? నిత్య వెలుగుకు రాత్రి తెలిసే అవకాశం లేదు గనుక. మనస్సు బహిర్ముఖమైనపుడు బాహ్య విషయాలు తెలుస్తున్నాయి. అంతర్ముఖమైనపుడు కావలసింది ఏదో అది లోపలే ఉంది. చీకటి ఉన్నచోట వెలుతురు లేదు. వెలుతురు ఉన్నచోట చీకటి తెలియదు. ఈ రెంటిని తెలుసుకొనే చైతన్యంలో రెండూ తెలిసే అవకాశం లేదు.

కాలం మనస్సుకు తెలుస్తుంది. మనోస్థాయిలో కాలాన్ని అనుసరించి భూత భవిష్య ద్వర్తమానాలు తెలుస్తుంటాయి. కానీ చైతన్యం మనస్సును ప్రకాశింపజేసేది అయినందున కాలాతీతమై ఉంది.

తస్మాద్వా ఏతం సేతుం తీర్త్వాఽపి నక్త మహ రేవాభి నిష్పద్యతే సకృద్విభాతో హ్యేవైష బ్రహ్మలోకః

'ఆత్మను ఎరిగిన వానికి రాత్రి పగలగు చున్నది. అతడు చైతన్యవంతుడై బ్రహ్మ స్వరూపమును పొందుచున్నాడు' అని ఛాందోగ్యోపనిషత్తు తెలిపింది. కనుక బ్రహ్మము నందు కాలం నిషేధింపబడింది. అందుచేత బ్రహ్మ స్వరూపమైన శ్రీకృష్ణునకు కాలము లేదు. రాత్రింబవళ్ళు లేవు. తాను దృక్కుయే గాని దృశ్యము కానేరదు. ఈ సత్యాన్ని తెలుపుటకే శ్రీకృష్ణుడు యశోదమ్మతో రాత్రి వచ్చిందని చెప్పి నేత్రాలను మూసుకున్నాడు. ఇదియే దృగ్దృశ్య వివేకము.

భూత భవిష్యదితి సర్వమోంకార ఏవ

'భూత భవిష్య ద్వర్తమానములు సర్వము ఓంకారవే అయి ఉన్నవి' అని మాండూక్యోపనిషత్తు తెలిపింది.

సంతాపము



శ్రీ ఎమ్.వెంకట రామారావు
సుందర సత్సంగ్
రాజమండ్రి

ఓ కథ చెప్పనా!

స్వామి సుందర చైతన్యానంద

పట్టువిడుపులు




ఒక చిన్న పిల్లవాడు భోజనం చేయకుండా మారాం చేస్తూ ఉన్నాడు. తల్లి ఎంత బుజ్జగించినా ససేమిరా అంటూ ఉన్నాడు. 'బాబూ! నువ్వు అన్నం తింటే నీకు రూపాయి ఇస్తాను' అన్నది తల్లి. 'నువ్వు ఇస్తే గాని తినను' అన్నాడు బిడ్డ. చేసేది లేక తండ్రిని అడిగి ఒక రూపాయి బిళ్ళ తెచ్చి బిడ్డ కిచ్చింది తల్లి. పిల్లవాడు చేతిలో ఆ రూపాయి బిళ్ళ పట్టుకొని అన్నం తిన్నాడు.

బిడ్డ అన్నం తినగానే, రూపాయి బిళ్ళ తిరిగి ఇవ్వమని తండ్రి మారాం చేయడం ప్రారంభించాడు. పిల్లవాడు ఇవ్వనని పట్టుబట్టాడు. తండ్రి గద్దిస్తూ ఉన్నాడు. బిడ్డ ఏడుస్తూ ఉన్నాడు. 'ఎందుకండీ! బిడ్డను అలా ఏడిపిస్తారు?' అని నివారించే ప్రయత్నం చేసింది తల్లి. 'వాడు పారేసుకుంటాడు' అన్నాడు తండ్రి.

'మీరు కాస్త ఊరుకోండి. నాయనా! నువ్వు ఇవ్వొద్దులే. నీ చేతి లోనే ఉంచుకో. నేను జోల పాడతాను, నువ్వు నిద్రపో!' అని పిల్లవాణ్ణి నిద్రబుచ్చే ప్రయత్నం చేసింది తల్లి. కొంత సేపటికి పిల్లవాడు నిద్ర పోయాడు. అంతే. చేతి లోని రూపాయి బిళ్ళ చేజారి క్రింద పడిపోయింది.

భార్య భర్తను పిలిచి, 'రండి! ఇదిగో మీ రూపాయి బిళ్ళ. తీసుకోండి! పడేసుకుంటాడు అంటూ పిల్లవాడి కన్నా ఎక్కువగా గోల చేశారు కదా! ఇష్టమైన దానిని ఎవరు పడేసుకుంటారు? పడేసే సమయం వచ్చి నప్పుడు ఎవరు ఉంచు కుంటారు?' అన్నది. అడిగినా ఇవ్వని పిల్లవాడు నిద్ర లోకి జారుకోగానే రూపాయి బిళ్ళ దానంతటదే చేజారి పోయింది. భక్తులూ అంతే. అనన్య భక్తిలో మనస్సు తన్మయం చెందగానే, ప్రపంచం అప్రయత్నంగా మనస్సు నుండి జారి పోతుంది. అన్య చింతలు పారి పోతాయి. అన్యము అంటే వేరైనది. అనన్యము అంటే వేరు కానిది. అదే అనన్య భక్తి. ***అన్యాశ్రయాణాం త్యాగః అనన్యతా*** - అన్య ఆశ్రయాలను విడిచి పెట్టి, పరమేశ్వరునే హృదయంలో ఉంచుకోవడం అనన్య భక్తి.

రాజపోషకులు
రూ.5,000/-


శ్రీ కె.కృష్ణమూర్తి
సిద్దిపేట


శ్రీ ఎస్.వెంకటరావు
రాజమండ్రి


శ్రీమతి బి.వనజాత
నల్గొండ


శ్రీమతి బి.సువర్ణ
కరీంనగర్


శ్రీమతి జి.నాగకుమారి
రాజమండ్రి


శ్రీ వై.రామిరెడ్డి
హైదరాబాద్



శ్రీ వి.పి.ప్రసాదరావు
హైదరాబాద్


శ్రీమతి డి.సౌదామిని
ఒంగోలు


శ్రీమతి డి.లక్ష్మీ ప్రసన్న
హైదరాబాద్



శ్రీమతి జి.రుక్మిణమ్మ
హైదరాబాద్


శ్రీమతి డి.రాధ
హైదరాబాద్


శ్రీ కె.రమేష్
హైదరాబాద్


శ్రీమతి జి.సుశీలమ్మ
కావలి


శ్రీమతి వి.వి.ఎస్.సుబ్బలక్ష్మి
హైదరాబాద్


శ్రీ వి.వి.ఎస్.సీతారామం
హైదరాబాద్


బి.భవాని సుప్రియ
హైదరాబాద్


శ్రీమతి వి.సుజాతమ్మ
హైదరాబాద్



శ్రీ పి.సత్యనారాయణ
ఖమ్మం


శ్రీమతి పి.పారిజాతం
ఖమ్మం



శ్రీమతి డి.వి.ఎస్.ఎస్. శిరీష
హైదరాబాద్


శ్రీమతి డా॥ ఎ.లక్ష్మీ ప్రసన్న
చిత్తూరు


శ్రీమతి బి.హరిప్రియ
కరీంనగర్


శ్రీ డి.ఆర్.రావు
హైదరాబాద్


శ్రీ ఎస్.నాగప్రసాద్
హైదరాబాద్


శ్రీమతి సి.హెచ్.సుజాత
బెంగుళూరు

మహిష్మతిలో శంకరయతి

ధారావాహిని-4

స్వామి సుందర చైతన్యానంద

కుమారిలుడు - సుధన్వరాజు

వేద ధర్మము నందు కుమారిలుడు గొప్ప నిష్ణాతుడు. బౌద్ధ దర్శనముపై అతనికి పరినిష్ఠిత జ్ఞానముంది. సంస్కృతములో రచింపబడిన బౌద్ధ ధర్మములనే గాక పాళీ భాషలో వ్రాయబడిన బౌద్ధ ధర్మాలను కూడా చక్కగా అధ్యయనం చేశాడు. ఈ విధంగా స్వపర దర్శనముల రెండిటి లోను పారంగతుడై, తన విద్వత్తుపై దృఢ విశ్వాసము నుంచుకొని కుమారిలుడు దిగ్విజయానికై బయలుదేరాడు.



ఉత్తర భారతమున అతనికి తిరుగు లేకుండా పోయింది. ఉత్తర భారతంలో పండితులు విజితులు కాగానే తన దృష్టిని కుమారిలుడు దక్షిణ భారతంపై సారించాడు.

దక్షిణ భారతములో ఆ సమయాన సుధన్వుడు అనే రాజు పరిపాలిస్తున్నాడు. ఆయన నగరము 'ఉజ్జయిని' అని ఉంది. సుధన్వుడు వైదిక మార్గానుయాయి. కానీ జైనుల మాటలకు లోబడి జైన ధర్మముపై శ్రద్ధ గలవాడయ్యాడు. దిగ్విజయ యాత్రలో భాగంగా కుమారిలుడు సుధన్వుని సభకు వెళ్ళాడు.

కర్ణాటక దేశములో ఆ సమయాన బౌద్ధ జైన మతాలకు విశేష ఆదరణ ఉండేది. జ్ఞాన రూపాలైన వేదాలు కుప్ప తొట్టిలపై విసిరి వేయబడి ఉండేవి. వేద ధర్మాలను విశ్వసించే విప్రులు నిందలకు, అవహేళనకు గురి అయ్యేవారు. దేశమును పాలించే సుధన్వరాజు జైన మతము నందు ప్రీతి కలిగి ఉండేవాడు. సుధన్వుని రాణి మాత్రము వేద ధర్మము నందే శ్రద్ధ కలిగి ఉండేది. ఒకనాడు ఆమె రాజభవనంలో కిటికీ వద్ద నిలబడి,

కిం కరోమి క్వ గచ్ఛామి కో వేదాన్ ఉద్ధరిష్యతి?

'ఏమి చేసేది? ఎక్కడికి పోయేది? వేదములను ఉద్ధరించువా డెవ్వడు?' అని దీనంగా పలవరించింది.

అదే సమయానికి కుమారిలభట్టు ఆ వైపు నడుస్తూ రాణి గారి దీనాలాపన వింటాడు. వెంటనే ఉచ్చ స్వరముతో

మా విషీద వరారోహే భట్టాచార్యోఽస్మి భూతలే

'ఓ రాణీ! నీవు దుఃఖించకు. ఈ భట్టాచార్యుడు భూమిపై ఉన్నాడు', అని పలికాడు కుమారిలుడు. అంతే కాదు, ఆమె చింతను సమూలంగా తొలగించాడు.

కుమారిలుడు సుధన్వుని సభలో ప్రవేశించాడు. అక్కడ ఆధిపత్యమంతా జైనులదే. రాజు వేదమార్గానుయాయి అయినా అతని సభ అంతయూ వేద విరోధులకు నిలయమై గోచరించింది. వెంటనే కుమారిలుడు స్వరాన్ని సవరించుకొని ఇలా పలికాడు.

మలినైశ్చేన్న సంగస్తే నీచైః కాక కులైః పిక,
శ్రుతి దూషక నిర్హ్లాదైః శ్లాఘనీయ స్తదా భవేః॥

'ఓ కోకిలా! మలినములు, నీచములు, వేద దూషకములైన శబ్దములు గల కాకుల సమూహముతో సాంగత్యము లేనప్పుడు నీవు ప్రశంసింప బడుతావు'.

ఇది తమపై ఆక్షేపణగా జైనులు భావించారు. ఇరువురినీ పరీక్షించే సమయము కొరకు సుధన్వుడు నిరీక్షిస్తూ ఉన్నాడు.

ఒకనాడు కుండలో ఒక విష సర్పమును ఉంచి, అందులో ఉన్నది ఏమిటో చెప్పమని కుమారిలుని, జైనులను ప్రశ్నించాడు సుధన్వరాజు. కుమారిలుడు వెంటనే దానికి జవాబు వ్రాసి రహస్యముగా రాజుగారి కిచ్చాడు. జైనులు మరునాడు చెప్పుటకు వాయిదాను అడిగి వెళ్ళారు.

ఆ రాత్రి అంతయు జైనులు తీర్థంకరులను ప్రార్థించారు. తెల్లవారగనే వచ్చి, ఆ కుండలో విషసర్పముందని చెప్పారు. కుమారిలుడు రాజుగారికి ఇచ్చిన పత్రములో కూడా అదియే ఉండెను. ఇరువురు సరియైన ఒకే జవాబును ఇచ్చుట చేత రాజు మళ్ళీ ప్రశ్నింపబూని, 'సర్పము యొక్క ఏ అవయవము నందైనా ప్రత్యేక చిహ్న మేదైనా ఉందా?' అని ప్రశ్నించాడు.

జైనులకు మ్రింగుడు పడలేదు. కొంత సమయము ఇవ్వమని జైనులు రాజును అడిగారు. కాని కుమారిలుడు క్షణము కూడా ఆలోచించకుండా, 'ఈ సర్పము యొక్క శిరస్సుపై రెండు పాద చిహ్నము లున్నాయి' అని సమాధానం చెప్పాడు.

కుండ తెరువబడింది. కుమారిలుడు చెప్పింది అక్షరశః సత్యం అని స్పష్ట మయింది. రాజు వేద బాహ్యులైన జైనులను ఆస్థానము నుండి వెడలగొట్టాడు. వైదిక మార్గాన సుప్రతిష్ఠు డయ్యాడు. కుమారిలభట్టును ఎదుర్కొనే ధైర్యము ఎవ్వరికీ లేక పోయింది. కర్ణాటక దేశంలో కుమారిలుని విజయ పతాకం రెపరెప లాడింది.

కుమారిలుని వైదుష్యము

కుమారిలుని భాషా జ్ఞానము చాలా విస్తృతము. శబర స్వామి రచించిన మీమాంస భాష్యముపై కుమారిలుడు సుప్రసిద్ధమైన టీకను రచించాడు. ఇతని తంత్ర వార్తికములో తమిళ పదములను కూడా ఉదహరించి ఉండుట చేత కుమారిలునికి ద్రావిడ భాషతో కూడా పరిచయమున్నట్లు తెలుస్తుంది. గుజరాతీ భాషలో కూడా కుమారిలునికి పరిచయ ముంది. దీనిని 'లాట' భాష అని పేర్కొనినాడు. బౌద్ధుల మూల గ్రంథ భాష యగు పాళీ పరిచయము కూడా ఆయనకు విశేషముగా ఉంది.

(34వ పేజీ చూడుము)

పరమాత్మ చైతన్యం

స్వామి సుందర చైతన్యానంద

లేని దానిని పొందాలి. ఉన్న దానిని తెలుసుకోవాలి. భగవంతుడు అంటే ఉన్నవాడే. అంతే కాదు. ఆయనకు సంబంధించిన జ్ఞానం కూడా ఉన్నదే. జ్ఞానం అనేది వస్తువు కాదు, ఒక చోట ఉండేందుకు. కనుక, జ్ఞానం బుద్ధిలోనే ఉంటుంది. బుద్ధి లోనే స్పష్టంగా తెలుస్తుంది. అందుకనే 'బుద్ధిగ్రాహ్య మతీంద్రియం' అన్నారు. కళ్ళకు కనిపించనిది, చెవులకు వినిపించనిది, బుద్ధికి అనిపిస్తుంది. తెలిసివస్తుంది. ఎలా? జ్ఞానంగా. **తత్ విజిజ్ఞాసస్వ ఇతి.** దానినే తెలుసుకొనే ప్రయత్నం చేయాలి అన్నది ఉపనిషత్తు. **తత్ బ్రహ్మేతి - పరమాత్మేతి** - అదే బ్రహ్మము, అదే పరమాత్మ అని.

పరమశ్చాసౌ ఆత్మా పరమాత్మా! అతడే - పరమః!, అతడే - ఆత్మా!. **పరమః - దేశ కాల వస్తు అపరిచ్ఛిన్నం పరమః ప్రకృష్టః ఇత్యర్థః.** దేశ కాలాదుల చేత పరిమితం కానివాడు కనుక భగవానుడు పరముడు. అనంతుడు. సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ. **ఆత్మా - సచ్చిదానంద స్వరూపః.** పరమం ఏదో - అదే ఆత్మ, ఆత్మ ఏదో - అదే పరమం. కనుకనే భగవానుడు **'పరమాత్మ'** నామధేయు డయ్యాడు. **'పరమాత్మ'** అంటే, **కార్యకారణ విలక్షణః ఇత్యర్థః.** కార్య కారణములకు విలక్షణమైన వాడు. కార్య కారణములూ తానే. వాటికి విలక్షణమైన వాడూ తానే. కార్య కారణ సిద్ధాంతాన్ని ఇలా అర్థం చేసుకోవాలి. **కారణాంతర్గతం కార్యం, ఇతి సర్వస్య సమ్మతమ్.** కార్యం కారణం కన్నా వేరుగా ఉండలేదు. కారణం లోనే ఉంటుంది. నగ కార్యం - బంగారు కారణం. నగలో ఉన్నది, బంగారులో ఉన్నది బంగారే.

ఏకేన లోహమణినా సర్వం లోహమయం విజ్ఞాతం స్యాత్

"ముద్ద బంగారం తెలిస్తే, దానితో తయారైన ఆభరణాలన్నీ బంగారుగా తెలిసి పోతున్నాయి". **'మృత్తికేత్యేవ సత్యమ్'** అన్నపుడు కార్యకారణాలను ప్రస్తావిస్తూ, కారణం సత్యం - కార్యం మిథ్య అని తెలుసుకున్నాం. ప్రస్తుతం పరమాత్మ అనే నామం ద్వారా మరో అద్భుతమైన రీతిలో పారమార్థిక సత్యాన్ని దర్శిస్తున్నాం. **కార్య కారణ విలక్షణః పరమాత్మా,** అంటే తాను కార్యమూ కాదు, కారణం కూడా కాదని అర్థము. ఇక్కడ జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. కార్యం ఉంటేనే కారణం. కార్యం మిథ్యయైనపుడు కారణాంతర్గతం కార్యం కనుక కారణం కూడా మిథ్యే. కార్యం యొక్క దృక్కోణం నుండి చూస్తే కారణం కూడా మిథ్యే. కార్యం కల్పితం - కారణం కూడా కల్పితమే.


సత్యం కార్య కారణాలకు విలక్షణంగా, పారమార్థిక స్థాయిలో దివ్యంగా భాసిస్తూ ఉంది అనేదే గ్రహించవలసిన సూక్ష్మ విషయం. కారణ కార్యములు వ్యవహారికమే గాని పారమార్థికం గావు. అంతా మిథ్యే, మాయా కార్యమే.

పురుషః మాయా పరిభ్రామితః, కార్య కారణతయా విశ్వం పశ్యతి

మాయకు లోబడిన వాడు కార్య కారణ సంబంధము గల విశ్వాన్ని చూస్తున్నాడు" అన్నారు దక్షిణామూర్తి స్తోత్రంలో శ్రీ శంకరాచార్య స్వామి. మాయను దాటితే, సకలం **సదైవ, సన్మాత్ర మేతత్.** అదే చైతన్యం. పరమాత్మ చైతన్యం. అదే ఉంది. అదిగానే ఉంది.

రాజపోషకులు
రూ.5,000/-


శ్రీమతి కె.కవిత
హైదరాబాద్



శ్రీ పి.ఎన్.వి.నారాయణ
గుంటూరు



శ్రీమతి కె.మణికుమారి
గుంటూరు



శ్రీమతి జి.శ్రీదేవి
హైదరాబాద్


శ్రీమతి యు.జయలక్ష్మి
హైదరాబాద్



శ్రీమతి యు.అమృత
హైదరాబాద్


శ్రీ ఎ.రాఘవేంద్ర
హైదరాబాద్


శ్రీ ఎ.అభిలాష్
హైదరాబాద్


శ్రీ జి.వి.వరప్రసాద్
హైదరాబాద్



శ్రీమతి సి.హెచ్.సుబ్బలక్ష్మి
ఆశ్రమం



శ్రీ పి.శ్రీనివాస రావు
హైదరాబాద్


శ్రీమతి ఎ.సరళ
హైదరాబాద్


శ్రీమతి జి.అమృత
హైదరాబాద్


శ్రీమతి జి.మోహన
హైదరాబాద్



శ్రీ పి.వెంకటరమణ
హైదరాబాద్


శ్రీ వి.రవికుమార్ రెడ్డి
హైదరాబాద్


శ్రీమతి సి.అనిత
వాఘాపూర్


శ్రీ ఎస్.రామముని రెడ్డి
కడప


శ్రీ వి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం
హైదరాబాద్


శ్రీ జి.రామ్ కుమార్
హైదరాబాద్


శ్రీమతి కె.రోజారాణి
వైజాగ్


శ్రీమతి ఎస్.జయలక్ష్మి
వైజాగ్


శ్రీమతి బి.ఊర్మిళ
కరీంనగర్


శ్రీమతి పి.యశస్విని
హైదరాబాద్


శ్రీమతి వి.లక్ష్మీ నరసమాంబ
హైదరాబాద్

ఆచార్యులు - అవగాహన

శ్రీ జి.శ్రీధరబాబు
హైదరాబాద్

పూజ్య గురుదేవులు తమ అరవై సంవత్సరాల సేవా జీవితంలో లక్షల మందిని ప్రభావితం చేశారు. వారిలో నేనొకడిని.

మన దైనందిన జీవితంలో ప్రయాణా లుంటాయి. ఏదో ఓ గమ్య స్థానం చేరాలని ప్రయాణిస్తాము. దారి తెలిసి ప్రయాణం చేస్తే గమ్యస్థానం చేరతాము. దారి తెలియకుండా ప్రయాణిస్తే గమ్యం చేరలేము. పైగా, చేరకూడని, ప్రమాదాలతో కూడిన గమ్యానికి కూడా చేరవచ్చు. కనుక గమ్యం చేరడానికి, దారి తెలిసిన వారి వద్ద నుంచి తెలిసికొని ప్రయాణం కొనసాగించాలి.

మనం చేరవలసిన గమ్యమేమిటో, అసలు మనకే తెలియకపోతే, సహాయం చేయగలిగిన వారెవరూ ఉండరు. అంటే, మన గమ్య మేమిటో మనకు తెలియాలి, చేరే మార్గం తెలియాలి, తెలిసి ప్రయాణం చేయాలి.

సామాన్యమైన ప్రయాణాలే ఇలా ఉంటే, మన జీవితం అనే మహా ప్రయాణంలో, కన్ను తెరిచింది మొదలు కన్ను మూసే వరకు గమ్యం, మార్గం తెలిసే ప్రయాణిస్తున్నామా? అనే ప్రశ్న వేసుకోకుండానే ముందుకు సాగుతున్నాం.

ఇలాంటి ప్రశ్నల కేమీ తావు లేకుండా యాంత్రికంగా జరిగే నా జీవితంలో, 100వ జ్ఞానయజ్ఞంలో సుప్రభాత సమయాన ఉదయభానుడు లోకానికి కాంతి కిరణాలను అందిస్తుంటే, పూజ్య శ్రీ స్వామి సుందర చైతన్యానందులు జ్ఞాన కిరణాలను ప్రసరింప చేశారు. ఆ జ్ఞాన వెలుగులతో నా మస్తిష్కానికి పదును పెట్టారు.

యాంత్రిక జీవనం నుంచి, అసలు జీవితానికి గమ్యం ఏమిటి? ఆ వైపు ఎలా నడక సాగించాలి? అన్నవాటిపై ఆలోచనలను అతి వేగంగా నాలో కదిలించారు. హైదరాబాద్ పి.జి. కాలేజి మైదానంలో జరిగిన 100 వ జ్ఞానయజ్ఞంలో ఉదయం భగవద్గీత, సాయంత్రం భాగవతం ప్రవచనాలలో ఎంతో అవగాహన కలిగించారు. నా జీవితాన్ని ఒక కీలకమైన మలుపు తిప్పారు. ఈ మలుపు లేని నా జీవితాన్ని ఊహిస్తేనే భయమేస్తోంది.

జీవితాన్ని మలుపు త్రిప్పిన పూజ్య గురుదేవులు అంతటితో ఆగలేదు. అడుగులు వేయడం నేర్పారు. బిడ్డ తప్పటడుగులు వేస్తుంటే తల్లి చేయూత నిచ్చినట్లు, గురుదేవులు ఎంతో ఊతం నిచ్చారు.

ముఖ్యంగా ఆ రోజులలో నేను ప్రపంచపు పక్షిని. సంశయాల కుక్షిని. గమ్యం తెలిసినా, అతిగా ప్రాపంచిక పనులలో అతుక్కుపోవడం, సంశయాల హోరు, సంస్కార లోపం వలన గమ్యం వైపు వడివడిగా అడుగులు పడలేదు.

దయాసాగరులు, ప్రేమ స్వరూపులు అయిన పూజ్య గురుదేవులు అనితర సాధ్యమైన సహనంతో అడుగులు వేయడం నేర్పారు. తప్పుటడుగులు వేయకుండా కాపాడారు. ఈ ఋణం తీర్చుకోలేనిది. పూజ్య గురుదేవుల పాదపద్మములకు కృతజ్ఞతా పూర్వక అశ్రు నయనాలతో మరల మరల ప్రణామములు నాలో నేను తెలుపుకుంటూ ఉంటాను.

అదృష్టం కొద్ది హైదరాబాదులో ఆశ్రమం రావడం జరిగింది. గురుదేవులు అందించిన భాగవతం, రామాయణం, భారతం, భగవద్గీత, ఉపనిషత్ ప్రవచనాలు, ఇంకా అనేక ప్రవచనాలు దారి దీపాలుగా నిలిచాయి.

ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా, మోక్షధామం తరగతులలో 'వేదాంత పంచదశి' పై పూజ్య గురుదేవులు చేసిన అద్భుతమైన ప్రవచనాలు ఈ ప్రయాణంలో అతి పెద్ద మైలురాళ్ళుగా నిలిచాయి. సునిశితమైన విశ్లేషణలతో సాగిన ఈ ప్రవచనాలు అందరినీ శాంతి స్వరూపులుగా మలచాయి.

పూజ్య గురుదేవులు ఈ అరవై సంవత్సరాల ఆధ్యాత్మిక సేవా జీవితంలో లక్షల మందిని ప్రభావితం చేశారు.


ప్రపంచంలో పరమాత్మను దర్శించేలా జాగృతం చేయడమనే పునాదిపై నడిచిన సుందర చైతన్య మహోద్యమం, పూజ్య గురుదేవుల యాభై సంవత్సరాల అవిరళ కృషితో పూర్ణ రూపాన్ని సంతరించు కున్నది.

పూజ్య గురుదేవులు అటు పండితులను, విద్యావంతులనే గాక, అసలు చదువు రాని వారిని కూడా ఎంతో ప్రభావితం చేశారు. ఒక్క ఉదాహరణ చెప్పి ముగిస్తాను. అక్షర జ్ఞానం అసలే లేనివారు, రోజు కూలితో బ్రతికేవారు కూడా దూర ప్రాంతాల నుంచి పూజ్య గురుదేవుల సదస్సులకు వస్తారు. భగవంతుణ్ణి గూర్చిన అవగాహన పూజ్య గురుదేవుల నిరంతర పరిశ్రమ ఫలంగా వారిలో ఎంతగా పెనవేసుకుందో ఊహించలేము. వారు ధ్యానమందిరంలో, బ్రహ్మముహూర్తంలో ప్రశాంతంగా ధ్యానం చేయగల్గుతున్నారంటే, పూజ్య గురుదేవులు వారిని గూర్చి ఎంతగా శ్రమించి ఉంటారో అర్థం చేసుకోవచ్చు!

(30వ పేజీ తరువాయి)

కుమారిలుని సమయాన బౌద్ధ మతము లోని మహాయాన సంప్రదాయము గొప్ప ప్రాచుర్యములో ఉండేది. ఈ సంప్రదాయానికి సంబంధించిన గ్రంథాలు సంస్కృతములో ఉండేవి. హీనయాన సంప్రదాయమునకు సంబంధించిన గ్రంథాలు పాళీభాషలో ఉండేవి. వాటి లోని ధర్మాలను క్షుణ్ణంగా గ్రహించుటకు కుమారిలుడు పాళీ భాషను అభ్యసించినట్లు తెలుస్తుంది. కుమారిలుడు బహుభాషా విజ్ఞుడైన పండితుడు. కుమారిలుని వివిధ దర్శన పరిచయము మిక్కిలి పరినిష్ఠితము, వ్యాపకము, మౌలికము, గంభీరము.

(సశేషం)



గురుదేవా, కరిష్యే వచనం తవ!

శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్యానంద సద్గురుదేవులు **9-7-2025** బుధవారం నుండి **10-7-2025** గురువారం వరకు శ్రీ సుందర చైతన్యాశ్రమం, దుండిగల్ (హైదరాబాదు)లో ఈ సంవత్సరం 'గురుపూర్ణిమ' జాతీయ సదస్సును దేశ విదేశాల 'సుందర సత్సంగ్' ప్రతినిధులకు అనుగ్రహించారు.

యావత్కల్పాంతకో దేహస్తావద్దేవి గురుం స్మరేత్ ।
గురులోపో న కర్తవ్యః స్వచ్ఛన్దో యది వా భవేత్ ॥

(శ్లోకం : 131 - గురుగీత)

ఇత్యాది శాస్త్ర ప్రమాణ విధేయమైన సహజ భక్తి ప్రేమల పర్యవసానమై ఈ సదస్సు రూపుదిద్దుకున్నది. ఇది ఈ సంవత్సర గురుపూర్ణిమ సదస్సు ప్రత్యేకత. రాసిని మించి వాసిని సంతరించుకున్నప్పటికీ సదస్సు ఏర్పాట్లలో ఎక్కడా రాజీ ధోరణి లేకపోవడం మరొక ప్రత్యేకత.

ఆరంభ సభ జరిగే శ్రుతిమందిరానికి 'వాణీ చైతన్యం' నుండి గుడి గోపుర పుష్ప రథములపై గురుగోవిందులు వేదోక్తమైన పూర్ణకుంభ స్వాగత మంత్రాలు, మంగళవాద్య విశేషాలు, భక్తజనుల భజనలు, నృత్యముల స్వాగతాంజలిని వాత్సల్య పూర్ణ దృక్కులతో కటాక్ష కిరణాలను వర్షిస్తూ గజగమన వేగంతో విచ్చేసి కనువిందు చేశారు. రథముపై నుండే పూజ్య గురుదేవులు, చైతన్య ప్రణవ పతాకావిష్కరణ గావించారు.

పరమాద్భుతమైన వర్ణ వైవిధ్య పుష్ప జాతులతో సర్వాంగ సుందరముగా అలంకృతమైన వేదిక పూజ్య గురుదేవుల పాదస్పర్శతో ద్విగుణీకృత శోభను సభాస్థలికి పంచింది. ప్రథమంగా డా॥ సి.హెచ్.మోహన్ రావు గారు పూజ్య గురుదేవులను పుష్ప మాలాలంకృతులను గావించడంతో సభ ప్రారంభమైంది.

ఆకస్మిక వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, అనారోగ్యాలు మొదలగు ఎన్నో అననుకూల పరిస్థితులు దేశమంతా నెలకొని ఉన్నా, పూజ్య గురుదేవుల దివ్య సంకల్ప బలంతో ఈ సదస్సు సంభవించడం జరిగింది. ఇందుకు అనేక విధాలుగా ప్రతినిధుల పక్షాన శ్రీ వి.వి.ఎస్. సీతారామం గారు తమ స్వాగత వచనాల్లో కృతజ్ఞతలు సమర్పించారు.

అనంతరం శ్రీమతి సి.పద్మ గారు ప్రసంగించారు. పూజ్య గురుదేవులు గత ఆరు దశాబ్దాలుగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో తెచ్చిన ఆధ్యాత్మిక నిశ్శబ్ద విప్లవం వెనుక దాగిన కఠోర పరిశ్రమను సోదాహరణంగా సభకు వివరించారు.

గురు వందనం

శ్రీమతి పద్మ గారు గత నాలుగు దశాబ్దాలుగా పూజ్య గురుదేవుల శిష్యరికంలో పదిల పరచుకొన్న వ్యక్తిత్వ వికాస మెలకువలను, శాస్త్ర హృదయం నుండి నేర్చుకున్న పాఠాలను, శిష్యుల సాధనా ప్రగతి పట్ల పూజ్య గురుదేవులు చూపే వాత్సల్య పూర్వక సునిశిత పరిశీలనా దృష్టి, క్రమశిక్షణ మొదలైన అంశాలను తాము ఏనాడో వ్రాసుకున్న నోట్సు నుండి పేర్కొంటూ వివరించారు. ఒక ఉదాహరణ :

అప్పట్లో పూజ్య గురుదేవులు అడుగుతారు : 'గురు వచనం వినడమంటే?', శిష్యురాలి సమాధానం : 'వినడ మంటే చేయడం'. అలాంటి చక్కటి అవగాహనను తమ శిష్యురాలిలో చూసిన గురుదేవులు ఎంతగానో సంతోషిస్తారు.

అలాగే, గుర్తింపులు, గౌరవాలు కోరుకునే వారు చేసే సేవలు కేవలం కర్మలుగా మిగిలిపోయి ఫలితాలను ఇవ్వగలవేమో గాని, కర్మయోగంగా మారి చిత్తశుద్ధిని ప్రసాదించ లేవని, అలా గుర్తింపులు కోరుకునే వారికి ఈ ఉద్యమంలో స్థానం లేదని పూజ్య గురుదేవులు కుండబద్దలు కొట్టినట్లు చెప్పేవారని తెలియజేస్తూ, పూజ్య గురుదేవులు అవతరించినదే 'కుండ బద్దలు కొట్టడానికి!' అని వారు చమత్కరించారు.

ఇక్కడ అజ్ఞానమే కుండ. దాని ఫలితమే ఈ దేహం. అజ్ఞానమనే కుండ బద్దలైతే గాని ఘటాకాశమనే ఈ జీవుడు మహాకాశం అనే బ్రహ్మములో ఐక్యమయ్యే అవకాశం లేదు కనుక అజ్ఞానాన్ని నాశనం చెయ్యడమే 'కుండ బద్దలు కొట్టడం' అని అన్నారు.

పూజ్య గురుదేవులు తాము జ్ఞానయజ్ఞములు ఆరంభించక పూర్వమే పూర్ణ జ్ఞానులై తరించినప్పటికీ ముముక్షులోకంపై అపార కరుణ కారణంగా జీవితంలో అన్ని సౌఖ్యాలను త్యజించి ఎన్నో కష్ట నష్టాలను సహించి మనకు ఇంతటి అపారమైన బోధను అనుగ్రహించారని చెబుతూ, శ్రీమతి పద్మగారు, 'జోజో నందనందనా' చైతన్య గానాన్ని అద్భుతంగా గానం చేస్తూ, ఆ గీతం లోని ప్రతి పదం పూజ్య గురుదేవుల జీవితానికి ఎలా సంపూర్ణంగా వర్తిస్తుందో ప్రతిపదార్థ వివరణలతో తెలియజేసి సభను సజలనయన భరితం గావించారు.

పూజ్య గురుదేవులు ఆరు దశాబ్దాలుగా వివిధ రూపాల్లో అనుగ్రహించిన జ్ఞానబోధ ఫలించి, కొన్ని లక్షల కుటుంబాలను ఆనందమయం చేసిందనడానికి నిదర్శనం, ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఎవరూ తమ వ్యక్తిగత లౌకిక సమస్యలను పూజ్య గురుదేవుల దర్శన సమయాల్లో ఏకరువు పెట్టడం ఆగిపోవడమే నని తెలియజేశారు. పూజ్య గురుదేవులు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అవగాహనతో సమస్యలను అర్థం చేసుకుని ఎదుర్కొనే శక్తియుక్తులను శిష్యులు పొందినా కేవలం దర్శన భాగ్యం తోనే గురుదేవుల ప్రేమ వీక్షణాలు అన్ని బాధలకూ పరిష్కారములను ప్రసాదిస్తూ కచ్ఛప కిశోర న్యాయంగా వారి దయ సర్వులపై సదా ప్రసరిస్తూనే ఉందని శ్రీమతి పద్మగారు తమ 'గురువందన' ప్రసంగాన్ని

సమాప్తి చేస్తూ, అటువంటి మహాత్ములైన సద్గురుదేవులకు గురుదక్షిణగా మనం ఏమి సమర్పించగలము? '**గురుదేవా, కరిష్యే వచనం తవ!**' అని ప్రతిజ్ఞ చేయడం తప్ప? అని ముగించారు.

ఇలా అందరిలో నిక్షిప్తమై ఉన్న గురుభక్తిని శ్రీమతి పద్మ గారి ప్రసంగం ఆనందాశ్రువులుగా వెలికి తెచ్చింది.

పూజ్య గురుదేవులు తమ అనుగ్రహ భాషణను 'కేశవ మాధవ గోవింద' చైతన్య భజనతో ప్రారంభించారు. 'ఏకం సత్' అని వేదం బోధించిన సత్యాన్ని గురువు అనేక విధాలుగా మనకు ఎప్పటికప్పుడు జ్ఞాపకం చేస్తూనే ఉన్నా, ఈ ద్వైత ప్రపంచం నుండి అందుతున్న కష్టసుఖాలను, బాధలను మనం సత్యంగా భావిస్తూ వాటితో సతమత మవుతున్నాం. 'బాధలున్నది బాధ పడటానికి కాదు, బయట పడటానికి' అని 'సర్వకారణ అభయ వితరణ' చైతన్య భజనను గానం చేశారు. సర్వానికి కారణం సర్వేశ్వరుడే అన్న సత్యాన్ని గ్రహించిన వారికి బాధలను సహించడం సులభతరం కాగలదని పూజ్య గురుదేవులు తమ ప్రథమ సందేశాన్ని అనుగ్రహించారు.

అనంతరం కుమారి ప్రియదర్శిని నాట్య ప్రదర్శన. పూజ్య గురుదేవులు ఒక వినూత్న పద్ధతిలో ఈ నాట్య ప్రదర్శనను నిర్వహించారు. 'చైతన్య గానం' లోని నాట్య ప్రదర్శనకు అనుకూలమైన గీతాల నుండి మూడు గీతాలను ఎంపిక చేసి కళాకారిణి ప్రదర్శించడం ఒక విశేషం. ప్రతి గీతాన్ని ముందుగా పూజ్య గురుదేవులు గానం చేయడం ప్రత్యేకం.

ఇక 'గురుపూర్ణిమ' పర్వదినం ఉదయం శ్రీ చలువాది కృష్ణప్రసాద్ (అమెరికా) గారు పూజ్య గురుదేవులకు పుష్పమాలను సమర్పించడంతో గురుపూజోత్సవాలు ఆరంభ మైనాయి. అనంతరం శ్రీ సీతారామం గారు సభకు స్వాగతం పలికి, కార్యక్రమాలను వివరించి, ముందుగా గురు పాదార్చనను నిర్వహించారు. ఈ అర్చనలో శ్రీ డి.శ్రీనివాసులు రెడ్డి, శ్రీమతి లక్ష్మీప్రసన్న దంపతులు, శ్రీ వై.రామిరెడ్డి, శ్రీమతి విజయలక్ష్మి దంపతులు వారి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పూజ్య గురుదేవులు 'చైతన్య భగవద్గీత - 3' (ఆంగ్లం) గ్రంథాన్ని ఆవిష్కరించారు. మొదటి ప్రతులను అనువాదకులు స్వర్గీయ ఎ.హృషీకేశ శర్మ గారి కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి ప్రసాదించారు.

తరువాత ఈ 'గురుపూర్ణిమ'కు విచ్చేసిన ప్రతినిధులందరికీ ప్రత్యేక కానుకగా ఇవ్వబడిన గోడ గడియారాలను పూజ్య గురుదేవులు ఆవిష్కరించారు. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' ద్వాదశాక్షరీ మంత్రం లోని పన్నెండు అక్షరాలు పన్నెండు అంకెలుగా, తిరిగే రెండు ముళ్ళకూ గురుగోవిందులు అటూ ఇటూ ఆశ్రయ స్థానాలుగా బహు సుందరంగా ఎరుపు, నీలి రంగుల్లో రూపొందిన ఆ గోడ గడియారాలు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయి.

శ్రీ డి.చంద్రశేఖర్ దంపతులు (నిజామాబాద్) మొదట వీటిని పూజ్య గురుదేవుల కరకమలముల మీదుగా అందుకున్నారు.

ప్రతి సదస్సు లోను ప్రసాదంగా ఇవ్వబడే లడ్డూ (కవరు సహా)ను కూడా పూజ్య గురుదేవులు ఆవిష్కరించారు.

అనంతరం పూజ్య గురుదేవులను వివిధ సుందర సత్సంగ్ శాఖల సభ్యులు సన్మానించుకొని ధన్యులయ్యారు.

ముందుగా నిర్మల్ సత్సంగ్ వారు పూజ్య గురుదేవులకు 'స్వర్ణ జపమాల'ను సమర్పించారు. శ్రీ పి.శ్రీనివాస్, శ్రీమతి నవనీత దంపతులు (నిర్మల్) స్వర్ణ అంగులీయకాన్ని సమర్పించారు. చైతన్య యువత వివిధ ఫల పుష్పాదులతో గురుదక్షిణ సమర్పించారు. చైతన్య యువత ప్రతినిధులను ఒక్కొక్కరినీ పేరు పేరునా పూజ్య గురుదేవులు సభకు పరిచయం చేస్తూనే ఈ ఉద్యమం ప్రేమ పునాదులపై నిర్మితమై ఎలా పరిపుష్టం అయిందో వివరించారు. 'మోక్షధామం' పక్షాన సర్వశ్రీ డా॥ సి.హెచ్.మోహన్ రావు, ఎమ్.అమరేశ్వర రావు, జి.భిక్షపతి, వి.వి.ఎస్.సీతారామం, జి.శ్రీధర బాబు, కె.రమేశ్, వై.రమణ, దుర్గాప్రసాద్ (కర్నూలు) ప్రభృతులు పూజ్య గురుదేవులను అర్చించగా, పూజ్య గురుదేవులు వారిని కూడా చైతన్య యువత మాదిరి గానే సభకు పరిచయం చేశారు. అనంతరం శ్రీ కె.కృష్ణమూర్తి బృందం (నెల్లూరు) పూజ్య గురుదేవులకు మహాగజమాలను సమర్పించి, గురుపాద పద్మములకు పుష్పయాగం నిర్వహించారు.

పూజ్య గురుదేవులు 'రాధాపతే దయానిధే' చైతన్య భజనను గానం చేస్తూ అందరితో పాడించారు. పసితనం నుండి తాము దైవం కొరకు పడిన తపన, రేయింబవళ్ళు చేసిన తపస్సులను వివరించి తమ జీవితం నుండి కొన్ని అనుభవాలను సభకు తెలియజేశారు.

తీవ్ర వైరాగ్యంతో 'తిరువలంగాడు' రైల్వే స్టేషన్‌లో దిగిపోయి ఆ ఊరిలో భిక్షాటనను ప్రయోగాత్మకంగా చూద్దామనుకొన్న గురుదేవులకు ఎదురైన అనుభవాలు, అక్కడి సాధువులు స్వామిని గుర్తు పట్టి ఆదరించి సన్మానించి సగౌరవంగా వీడ్కోలు చెప్పడం పూజ్య గురుదేవులు వివరించారు. శ్రీ పరమశివానంద స్వామితో పాటు అక్కడికి వెళ్ళిన గురుదేవుల ఈ అనుభవం, వారి వైరాగ్య పార్శ్వాన్ని ఆవిష్కరించింది.

పూజ్య గురుదేవులు దివ్య సందేశానంతరం గురు దర్శనం, ప్రసాద, జ్ఞాపికల వితరణతో 'గురుపూర్ణిమ' వేడుకలు సమాప్తం కాగా ప్రతినిధులు షడ్రసోపేతమైన భోజనాలను స్వీకరించి గృహోన్ముఖులు కావడంతో పూజ్య గురుదేవులు ప్రకటించిన అత్యంత వైభవోపేతమైన డిసెంబరు సదస్సు కోసం ఎదురు చూపులు ఆరంభమయినవి.

హరిః ఓం తత్ సత్

(సర్వమ్ శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్యానంద సద్గురు దివ్య చరణారవిందార్పణ మస్తు!)



ఆత్మ బంధువులారా
ఓం నమో భగవతే వాసుదేవాయ.

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సంప్రదాయ కర్తృభ్యో,
వంశ ఋషిభ్యో మహద్భ్యో నమో గురుభ్యః ॥

ఆర్ష సంస్కృతిలో విశిష్టమైన పర్వదినం గురుపూర్ణిమ. పరమ పవిత్రమైన ఈ సంప్రదాయంలో ఆవిర్భవించిన గురువు లందరిని వారి వారి శిష్యులు తమ హృదయాలలో నిలుపుకునేందుకు ప్రశస్తమైన దినంగా దీనిని గుర్తించడం జరిగింది. ఇది ఆషాఢ పూర్ణిమ. ఇదే వ్యాసపూర్ణిమ.

వ్యాస భగవానుడు న్యాయప్రస్థాన మనబడే బ్రహ్మసూత్రాలను రచించడానికి ప్రారంభించిన రోజు ఇది. **555** సూత్రాలతో, నాలుగు అధ్యాయాలతో, **192** అధికరణాలతో విరాజిల్లే 'బ్రహ్మసూత్రములు' అనబడే గ్రంథంలో వేదాంత సిద్ధాంత సార సంగ్రహాన్ని సహేతుకంగా, న్యాయబద్ధంగా, తర్కబద్ధంగా ఉంచే బృహత్కార్యానికి వ్యాస భగవానుడు శ్రీకారం చుట్టిన రోజు ఇదే. వ్యాసుడే లేకపోయినట్లైతే మన సంస్కృతి ఏమిటి అనే ప్రశ్న పడితే అది ఒక పూడిక తెలియని అగాధంలా మనకు గోచరిస్తుంది. గురువు లేకుండా జ్ఞానాన్ని పొందే అవకాశమే లేదు. గురుః అనే పదంలో 'గు' కారం చీకటిని సూచిస్తే, 'రు' కారం వెలుగును సూచిస్తుంది. అంటే, చీకటిని పోగొట్టే వాడు గురువు అని అర్థం.

చీకటిలో ఉన్న వస్తువు లేనిది కాదు. ఉండి తెలియనిది. వెలుగు వస్తే తెలిసేది. అటువంటి జ్ఞాన వెలుగును తెచ్చేవాడే గురువు. అద్వితీయమైన బ్రహ్మము మన కళ్ళ ఎదుటే సర్వత్రా నిండి నిబిడీకృతమై ఉన్నా తెలియడం లేదు కనుక అటువంటి సుప్రసిద్ధమైన వస్తువును ప్రకాశింప చేసేందుకు ఒక దివ్యమైన వెలుగును ఆవిష్కరింప చేసేవాడే గురువు.

ఇది బాహ్యంలో ఉండే అనేకమైన వెలుగులలా ఆరిపోయేది, మారిపోయేది, జారి పోయేది, కారిపోయేది కాదు. ఇది అంతర్యంలో నిరంతరం దేదీప్యమానంగా వెలిగే పరంజ్యోతి. ప్రమిద లేకుండా, నూనె లేకుండా, వత్తి లేకుండా, గాలి లేకపోయినా దివ్యంగా వెలిగే ఆ పరంజ్యోతిని అంతర్యంలో వెలిగించే వాడు గురుదేవుడే.

ఈ నాటి గురువు ఒకప్పటి శిష్యుడు. ఆయన గురువు మరొక గురువుకు ఒకప్పుడు శిష్యుడు. ఈ విధంగా గురుశిష్య పరంపరకు ఆదిని కనుగొంటే ఆ ఆది ఎవరో కాదు

వ్యాస భగవానుడే. జపమాలలో పూస లన్నీ తిరిగిన తరువాత చివరికి మేరు దగ్గరకు వచ్చి ఆగిపోతాయి. మేరు ఏదో కాదు భగవత్స్వరూపం. మేరు వరకు వచ్చి పూసలు ఆగిపోయి నట్లుగా, గురుశిష్య పరంపరలో నా గురువుతో ప్రారంభించి, ఆయన గురువు, ఆ గురువుకు గురువు, ఇలా కాలంలో వెనుకకు శోధిస్తూ పోతే వ్యాస భగవానుడు అంత్యంలో కనిపిస్తాడు. అంటే ఆయన తోనే సంప్రదాయం ప్రారంభమయింది అని అర్థం. కనుక ఆయనే మనకు ప్రథమ గురువు.

వ్యాసుడు వేదాలను సృష్టించలేదు. వ్యాస భగవానుడికి ముందే వేదాలు ఉన్నాయి. వేదాలు అపౌరుషేయం కనుకనే అవి ప్రమాణం. **ఋషిభిః న ప్రమాణ కర్తారః ఋషిభిః సంప్రదాయ కర్తారః.** చెల్లాచెదరుగా విస్తరించి ఉన్న వేదాలను సంస్కరించి నాలుగు వేదాలుగా వ్యాసుడు విభజించాడు.

వేద పాఠశాలలో ఒక వేదం లోని ఒక శాఖను అధ్యయనం చేయడానికి సుమారు ఎనిమిది సంవత్సరాల కాలం అవసరమై ఉంది. ఇక వేదాలన్నిటిని అధ్యయనం చేయడానికి ఒక జీవితకాలం సరిపోదు. అటువంటి విశాలమైన వేదాన్ని సంస్కరించాడు విశాలబుద్ధి గలిగిన వేదవ్యాసుడు.

ఆ తరువాత, లక్ష శ్లోకాలలో పంచమ వేదమైన మహాభారతాన్ని అనర్గళంగా ప్రవచిస్తే, దానిని లిఖించేందుకు సాక్షాత్తు విఘ్నేశ్వరుడే పూనుకున్నాడు. పండితులకు, మేధావులకు, సాధువులకు సైతం మ్రింగుడు పడని వ్యాకరణము, రూఢ్యార్థాలతో కూడుకున్న పదాలు గల శ్లోకాలు మహాభారతంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఆణిముత్యాల వంటి ఈ శ్లోకాలు వ్యాసుడి మేధాశక్తికి చిహ్నాలు.

మహాభారతం మధ్యలో వేదార్థ సార సంగ్రహభూతమైన భగవద్గీత విరాజిల్లుతూ ఉంది. ఆ తరువాత, న్యాయప్రస్థాన మైన బ్రహ్మసూత్రాలను వ్యాసుడు రచించాడు. అంతే కాదు, అష్టాదశ పురాణాలను నాలుగు లక్షల శ్లోకాలలో రచించిన పరమ పవిత్రమూర్తి వ్యాస భగవానుడు. ఉప పురాణాలను కూడా వ్యాసభగవానుడే రచించాడు.

అద్భుతమైన వ్యాసుని మేధాశక్తికి మచ్చుతునకగా మహాభారతంలో రెండు సంఘటనలు ఉన్నాయి. ఒకటి యుద్ధానికి ముందు జరిగింది. రెండవది యుద్ధానంతరం జరిగింది. మొదటిది : కురుక్షేత్ర సంగ్రామంలో ఎక్కడ ఏ కదలిక కలిగినా, ఎవరు ఏ మాట పలికినా, ఆ మాట యొక్క అర్థమే గాక, మనసు లోని ఉద్దేశాన్ని సైతం ప్రత్యక్షంగా దర్శించి ధృతరాష్ట్రునికి వినిపించే అద్భుతమైన శక్తిని వ్యాసుడు సంజయునికి ప్రసాదించాడు. ఇది ఏ మానవ మాత్రుడికి సాధ్యం?

రెండవది : యుద్ధానంతరం సర్వులు నశించిపోగా పుత్ర శోకంతో గాంధారి విలపిస్తూ ఉంటే గాంధారికే గాక, కుంతికి, పాండవులకు కూడా ఉపశమనం కలిగించాలని వ్యాస భగవానుడు సంకల్పించాడు. మరణించిన నూరుగురు గాంధారీ పుత్రులనే గాక, పాండవ

పుత్రులను, బంధు జనులను, గురువులను, తాతలను పునర్జీవితులను గావించి సూర్యోదయం నుండి రాత్రి పరుండినంత వరకు ఒక పూర్తి దినం, అందరూ కలసి విందారగించి, ఆనందంగా గడిపే అద్భుతమైన లీలను వ్యాస భగవానుడు ప్రదర్శించాడు. ఇటువంటి మానవాతీత శక్తిని మరొకరిలో దర్శించగలమా?

ఆత్మబంధువులారా! **కౌన్తేయ! ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి** - 'కౌంతేయా! నా భక్తుడు నశించడని ప్రతిజ్ఞ చేసి చెప్పు' అని భగవంతుడు పలికిన అభయ వచనాలు, 'నేను బోధించిన పరమ రహస్యమైన భగవద్గీతా జ్ఞానమును ఎవడు నా భక్తులకు చెబుతాడో, వాడు నన్నే పొందుతాడు' అని పరమాత్మ పలికిన అమృత వాక్కులు నా హృదయాన్ని కదిలించగా, ఆరు దశాబ్దాల క్రితం భగవంతుని యందు విశ్వాసంతో, భగవంతుని అనుగ్రహంతో ప్రారంభమయిన పవిత్రమైన ఉద్యమం మనది. చేతిలో చాలినంత ధనం లేకున్నా, సౌకర్యాలు లేకున్నా ఎంతో ధైర్య సాహసాలతో, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి యజ్ఞ ప్రసాదాల రూపంలోనైనా మన సనాతనధర్మ సందేశాలను, సూక్తులను ముద్రించి ప్రచారం చేయాలి అని ఆరాటపడిన ఉద్యమం మనది.

ఈ రోజు ఇతర దేశాలు డబ్బును కుమ్మరిస్తూ ఉంటే, ఇతర మతాలు విడుదల చేసే గ్రంథాల కన్నా సర్వాంగ సుందరంగా, శోభాయమానంగా మన ఆశ్రమం గ్రంథాలను విడుదల చేయగలుగుతూ ఉంది అంటే దీని వెనుక కేవలం కృష్ణుడి యొక్క కరుణ, రాముడి యొక్క అనుగ్రహం, ఆశీర్వాదం ఉండటమే కారణం. అంతే కాదు, ఈ గురుపూర్ణిమ పర్వదినాన ఏ మహాత్ముల పాదపద్మాల వద్ద శిరమొడ్చి నమస్కరించి, వారు వెదజల్లిన జ్ఞాన రత్నాలను ఏరుకుంటూ ఉన్నామో, ఆ మహర్షుల చల్లని అనుగ్రహ చూడ్కులు నా మీద ప్రసరించడమే కారణం. దానికి తోడు మీ అందరి ప్రేమలు నాకు ఉండటం. నేటి అస్తవ్యస్త సమాజంలో క్రమశిక్షణా పూరితంగా, కేవలం పైపై ప్రేమలు కాకుండా గుండె లోతుల నుండి పొరలి వచ్చే ప్రేమ కెరటాల్ని ప్రవహింప చేస్తూ మన ఉద్యమం ముందుకు సాగుతూ ఉంది.

నేను నిత్యసాధకుడ్ని. గురువు అని మీరు నన్ను ఎంతగా పైకెత్తుతూ ఉండినా, నా పద్ధతి లోనే, నేను నియమించుకున్న రీతుల లోనే నేను కొనసాగుతూ ఉంటాను. నిజమే, నేను గురువునే. కాని ఎవరికి? నా శిష్యులకే నేను గురువుని. అమ్మా! అని మనం ఎందరినో పిలవవచ్చు కానీ జన్మ నిచ్చిన ఆమే మనకు తల్లి. వేదికల మీద నుండి నేను ప్రవచిస్తూ ఉంటే వేలాది జనం వింటారు. కాని వారందరూ శ్రోతలు. శ్రోతలందరూ శిష్యులు కాలేరు.

కర్మలు కేవలం ఆగంతుకాలు. కర్మ సుడిగుండంలో పడి కొట్టుకొని పోవద్దని మీకు మరొకసారి గుర్తు చేస్తూ ఉన్నాను. నేను నిరంతరం కర్మలలో నిమగ్నమై ఉంటాను. కాని వాటి మీద నాకెన్నడూ ఆసక్తి లేదు. జ్ఞానం లేని కర్మలు అహంకారానికి చిహ్నాలౌతాయి. నా ఆసక్తి అంతా కేవలం జ్ఞానం మీదనే. మైదానాలలో యజ్ఞాలు నిర్వహించేటపుడు నేల

ఈనినట్లు లక్షలాది జనం సూది మోపిన నిశ్శబ్దంతో వింటారు. అయినా కొద్ది మంది శ్రోతలను మాత్రమే ఉద్దేశించి ఆశ్రమంలో మోక్షధామానికే పరిమితం చేసి బ్రహ్మసూత్రాలు, వేదాంత పంచదశి గ్రంథాలను బోధించా నంటే జ్ఞానం పట్ల నాకున్న ఆసక్తి, జిజ్ఞాసువులైన శిష్యులపై నాకున్న ప్రేమను మీరు ఊహించుకోవచ్చు.

కాలం ఎవరినీ కనికరించదు. కాలంలో వచ్చిన వ్యాసుడు నేడు లేడు. కాలంలో వచ్చిన శంకరుడు లేడు. కాలంలో అవతరించాడు కనుక శ్రీకృష్ణుడూ ఆ రూపంతో ఇప్పుడు లేడు. కాని, వారు పంచిన జ్ఞానం ఎప్పుడూ ఉంటుంది. గురువు ప్రత్యేకంగా లేడు. గురువు, గురువు అందించే జ్ఞానము వేరు కాదు. గురువును హృదయంలో నిలుపుకోవడ మంటే ఆయన ప్రసాదించిన జ్ఞానాన్ని హృదయంలో దించుకోవడము, పదిల పరచుకోవడము అని అర్థం. గురువు దేహం ఎప్పుడూ మనతో ఉండదు. మనతో ఉండేది ఆయన మనకు అందించే జ్ఞానమే.

భగవంతుడు ఒక్కడే అని అన్ని మతాలు చెప్తాయి. భగవంతుడు ఏ విధంగా ఒక్కడు అని గనుక ప్రశ్నిస్తే సమాధానం ఒక్క సనాతన ధర్మంలో తప్ప మరెక్కడా లభ్యం కాదు. యావత్ప్రపంచానికి, యుగయుగాలకు, తరతరాలకు శాంతిభిక్షను పెట్టిన ఒకే ఒక్క మహత్తరమైన, పవిత్రమైన ధర్మం మన సనాతన ధర్మము.

ఆశ్రమం

18-7-2025

ఓ స్వామి సుందర చైతన్యానంద

మానేయ్



సుఖపడటానికి కోరికలు తీర నవసరం లేదు
అనేది అర్థమైతే, ఆ తరువాత,
కోరికలు ఉంటే కష్టం కాదు.
కోరికలు తీరకుంటే నష్టమూ లేదు.

కోరే శక్తి భగవంతుడు మనిషికి ప్రసాదించిన వరం.
ఆ శక్తి తోనే భగవంతుణ్ణి కూడా కోరుకుంటున్నాం.
కోరితే తప్పులేదు.
కోరింది రాలేదని విలపిస్తే అర్థం లేదు.

స్వామి సుందర చైతన్యానంద



